ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 30 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 253 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## బంగాళాఖాతంలో తుఫాను..

తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

'మిచౌంగ్'గా మయన్మార్ నామకరణం

తెలంగాణ రాష్ట్రానికి రెయిన్ అలర్ట్ జారీ

హైదరాబాద్ వాతావరణ కేంద్రం



# తెలంగాణ తీర్పు నేడే..

**రంగం సిద్ధం చేసిన ఈసీ.. ఓటెత్తనున్న ప్రజలు..!**

**ఉదయం 7 నుంచే రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్**

**పోలింగ్ నిర్వహణకు యంత్రాంగం సర్వం సిద్ధం**

**119 నియోజకవర్గాల్లో 2,290 మంది అభ్యర్థులు**

**3.26 కోట్ల ఓటర్లు.. 35,655 పోలింగ్ కేంద్రాలు**

**సాయంత్రం 5 వరకు ఓటింగ్.. 13 చోట్ల గంటముందే**

**2.5 లక్షలమంది సిబ్బంది.. లక్షమంది పోలీసులు**

**సెలవు ఓటేసేందుకే.. మరువొద్దు: సీఈవో వికాస్‌రాజ్**

**చింతమడకలో ఓటేయనున్న ముఖ్యమంత్రి కేసీఆర్**

**ఓటు వేసేందుకు స్వగ్రామాలకు తరలిన ప్రజలు**

**సాయంత్రం 6 తర్వాత వివిధ సంస్థల ఎగ్జిట్‌పోల్స్**

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**

తెలంగాణ ఏర్పడ్డాక జరుగనున్న మూడో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానున్నది. 13 నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియనుండగా, మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 3.26 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హులు. వీరి కోసం 35,655 పోలింగ్



# అందరూ బాధ్యతగా ఓటేయాలి..

**సీఈవో వికాస్‌రాజ్ పిలుపు..**

**ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన బాధ్యత, హక్కు**

**ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు నేడు సెలవు**

**సెలవు విహారం కోసం కాదు.. ఓటు కోసం వినియోగించుకోవాలి**

**'నమస్తే తెలంగాణ'తో సీఈవో వికాస్‌రాజ్**

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**

ఈ శాసనసభ ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తిచేశారు. ఓటు వేయడం ఓటరు బాధ్యత అని, ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని చెప్పారు. ఆయన బుధవారం నమస్తే తెలంగాణతో మాట్లాడుతూ.. ఓటు వేయడానికి కావాల్సిన ఏర్పాట్లన్ని ఎలక్షన్ కమిషన్ పూర్తిచేసిందని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏదో ఒక సమయంలో



# మూడోసారి అధికారంలోకి వస్తాం..

**ఆ పార్టీలవి కుమ్మక్కు రాజకీయాలే : కేటీఆర్**

**మోదీ ప్రచారం పార్లమెంటు ఎన్నికలకే**

**అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు**

**మీడియాతో ఇష్టాగోష్టిలో కేటీఆర్**

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎంత కుమ్మక్కు రాజకీయాలు చేసినా ఈ ఎన్నికల్లో తాము గతంలో కంటే ఎక్కువ స్థానాల్లో గెలిచి ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రాబోతున్నట్టు మంత్రి కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో రక్తదానం చేసిన ఆయన అనంతరం మీడియాతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమం వైపే ప్రజలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యాలయంలో కూర్చొని సర్వేలు చేసిన విషయం ప్రజలు తెలిసిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర ప్రయోజనాల



# 1 నుంచి కొత్త మద్యం పాలసీ

**నేటితో ముగియనున్న మద్యం లైసెన్స్‌లు**



## డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్..

**18 బిల్లులను ప్రవేశపెట్టనున్న కేంద్రం..!**



## ఉద్యమంలో పుట్టారు.. ఉద్యమంతోపాటే పెరిగారు..! బీఆర్ఎస్ వైపే కొత్త ఓటర్లు..!

కొత్త ఓటర్ల సంకల్పం

9,99,667 మంది కొత్త ఓటర్లుగా నమోదు

స్వరాష్ట్రంలో సంక్షేమ ఫలాలు పొందారు

తొలి ఓటును సారుకే వేయాలని సంకల్పం



# తెలంగాణ తీర్పు నేడే..

కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2,290 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

ఈవీఎంల ద్వారా ఓటింగ్ జరుగనున్నది. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీవీప్యాట్‌ను ఏర్పాటు చేశారు. అందులో తన ఓటును చూసుకోవచ్చు. ఏడు సెకండ్ల పాటు ప్రింట్ కనిపిస్తుంది. ఎన్నికల కోసం 2.50 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. లక్ష మందితో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేయనున్నారు. బుధవారం సాయంత్రానికే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. గురువారం ఉదయాన్నే మాక్ పోలింగ్ అనంతరం ఓటింగ్ ప్రారంభిస్తారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచారం, కార్యకర్తలు, నాయకులు ఉండటానికి వీల్లేదు. పోలింగ్ కేంద్రంలోకి పార్టీ గుర్తులు, పేర్లు, జెండాలతో లోపలికి అనుమతించరు.

క్యూలో ఎంత మంది ఉన్నారు?
హైదరాబాద్ జిల్లా పరిధిలో 15 నియోజకవర్గ ఓటర్ల కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రం ఎక్కడి ఉన్నదో తెలుసుకోవడానికి మ్యాప్ సౌకర్యం, పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల క్యూ ఏవిధంగా ఉన్నదో తెలుసుకోవడానికి %ట్ట్రజూం:// స్త్రప్తఎఎశ్రీం.అఅ/జూశీశ్రీశ్రీ-నబవబవ-ర్ఘ్‌బం% వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఇందులో పోలింగ్ కేంద్రాల్లో ఎంత మంది లైన్‌లో ఉన్నారన్నదీ తెలుసుకోవచ్చు. పోలింగ్ కేంద్రం లోకేషన్ తెలుసుకోవచ్చు. జిల్లా పరిధిలోని ఓటర్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు. పట్టణాల్లో తక్కువ ఓటింగ్ శాతం జరుగుతున్న నేపథ్యంలో వారి వెసులుబాటు కోసం ఏర్పాటు చేశారు. పట్టణాల్లో ధనవంతులు, విద్యావంతులు, ప్రైవేటు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఓటింగ్‌కు రావటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి సౌకర్యం కోసం దీన్ని ఏర్పాటు చేశారు. క్యూ లైన్‌లో తక్కువ ఓటర్లు ఉన్నప్పుడు ఓటింగ్‌కు వెళ్లే అవకాశం కలగనున్నది.

ఓటర్ కార్డు లేకుంటే వీటిలో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాలి
ఆధార్ కార్డు
పాన్ కార్డు
బ్యాంకు పాస్ బుక్
ఉపాధిహామీ జాబ్ కార్డు
డ్రైవింగ్ లైసెన్స్ , పాస్‌పోర్టు
ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు
హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
యూనిక్ డిసెబిలిటీ కార్డు
ఫొటో పెన్షన్ డాక్యుమెంట్
నేషనల్ పాపులేషన్ రిజిస్ట్రార్ జారీ చేసిన కార్డు

రాష్ట్రంలో ఓటర్లు : 3,26,18,205
పురుషులు : 1,63,13,268
మహిళలు : 1,63,02,261
ట్రాన్స్‌జెండర్లు : 2,676
సర్వీస్ ఓటర్లు : 15,406
రాష్ట్రంలో నియోజకవర్గాలు : 119
ఎస్సీ నియోజకవర్గాలు : 19
ఎస్టీ నియోజకవర్గాలు : 12
బరిలో ఉన్న అభ్యర్థులు : 2290
బరిలో ఉన్న పురుషులు : 2068
బరిలో ఉన్న మహిళలు : 221
బరిలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు : 01
రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు : 35,655
సమస్యాత్మక కేంద్రాలు : 12,000
వెబ్‌క్యాస్టింగ్ కేంద్రాలు : 27,094
ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు
దివ్యాంగులు నిర్వహించేవి : 120
మహిళలు నిర్వహించేవి : 597
యువత నిర్వహించేవి : 119
మోడల్ పోలింగ్ కేంద్రాలు : 644

## అందరూ బాధ్యతగా ఓటేయాలి..

—పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటింగ్ డే %--% హాలిడే కాదనే విషయాన్ని గుర్తించాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ కోసం 2.50 లక్షల మంది సిబ్బంది, లక్ష మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. ఓటు ఉన్న వారికి పోలింగ్ స్లిప్పుల పంపిణీ పూర్తిచేశామని, ఎవరికైనా రాకుంటే ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా తమ పోలింగ్ కేంద్రాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. జీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా పోలింగ్ కేంద్రంలో క్యూలైన్, లొకేషన్ కూడా తెలుసుకోవచ్చని అన్నారు. జీహెచ్‌ఎంసీ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని, అందుకే ఈ సారి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. దాదాపు 10 లక్షల మంది 18, 19 సంవత్సరాల యువత కొత్తగా ఓటర్లుగా నమోదయ్యారని, వారు కూడా ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనాలని సీఈవో కోరారు.

ఆకర్షణీయంగా పోలింగ్ కేంద్రాలు
పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా తయారు చేశామని చెప్పారు. పండుగ వాతావరణంలో ఓటు వేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కార్యాలయానికి, సంస్థకు సెలవు ప్రకటించామని, ఇంకా ఎవరైనా సెలవు ప్రకటించకుంటే తమ దృష్టికి తీసుకరావాలని చెప్పారు. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని సంస్థలు సెలవు ప్రకటించే విధంగా చూడాలని కార్మిక శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలోని 35,655 పోలింగ్ కేంద్రాల్లో 12 వేల కేంద్రాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని, అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు.

ఇక్కడ బందోబస్తును మరింత పెంచామని తెలిపారు. నగరాల్లో ఒకే దగ్గర ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న చోట బయట కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన వారందరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని, వారందరు ఓటు వేసేంత వరకు పోలింగ్ కొనసాగుతుందని చెప్పారు. పోస్టల్ బ్యాలట్ ద్వారా 2.03 లక్షల మంది ఓటు వేశారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంఖ్య రెట్టింపు అని తెలిపారు.

సెలవు.. ఓటు వేసేందుకే!
ప్రజాస్వామ్యంలో మనల్ని పాలించే వారిని ఎన్నుకునే అధికారాన్ని రాజ్యాంగం మనకే కల్పించింది. ప్రజల చేత, ప్రజల యొక్క, ప్రజల కొరకు అనే ప్రధాన ఉద్దేశాలతో ఇది ఇమిడివుంది. ప్రజలు పరిణతి ప్రదర్శించి తమ ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని గెలుపించుకోవాలి. ఈ ఉద్దేశంతోనే పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ పెయిడ్ హాలీడే (వేతనంతో కూడిన సెలవు) ప్రకటిస్తుంది. చదువుకుంటున్న విద్యార్థులు, యువత, వివిధ ఉద్యోగాల్లో స్థిరపడినవారు ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారు. పోలింగ్ రోజు ఇచ్చే సెలవును విహారయాత్రలకు, పిక్‌నిక్‌లకు వినియోగిస్తున్నారు. ఓటు మన తలరాతను మారుస్తుందనడంలో సందేహం లేదు. ఐదేండ్ల భవిష్యత్తుకు ఇది పునాది వేస్తుంది. ఓటింగ్ సందర్భంగా పరిణతి ప్రదర్శించకపోతే ఐదేండ్లు గోసపడక తప్పదు.

## 1 నుంచి కొత్త మద్యం పాలసీ

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
తెలంగాణవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాల లైసెన్సు గడువు నేటితో ముగియనున్నది. ఇటీవల నిర్వహించిన టెండర్లలో షాపులు దక్కించుకున్నవారు డిసెంబర్ 1 నుంచి రెండేండ్ల పాటు మద్యం దుకాణాలను నిర్వహించనున్నారు. వీటిల్లో రిజర్వేషన్ ద్వారా 786 మద్యం దుకాణాలు గౌడ్స్, ఎస్సీ, ఎస్టీలకు దక్కాయి. ఈ నవంబర్‌లో 2,200 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్టు సమాచారం. నవంబర్‌లోగా పాత స్టాక్‌ను క్లియర్ చేయడం, ఎన్నికలు కూడా ఇదే నెలలో రావడంతో భారీగా అమ్మకాలు జరిగినట్టు తెలుస్తున్నది.

## తెలంగాణలో మొదలైన ఓట్ల పండుగ

### పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరిన ఓటర్లు



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మొదలైంది. ఉదయం 7 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బంది పోలింగ్‌ను ప్రారంభించారు. అంతకు ముందు సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించారు. అయితే, పలుచోట్ల ఈవీఎంలు మొరాయించినట్లు తెలుస్తున్నది. ఆదిలాబాద్ జిల్లా డైట్ కాలేజీలోని పోలింగ్ కేందంలో ఈవీఎం మొరాయించడంతో మాక్ పోలింగ్ ఆలస్యమైంది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతండగా.. 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనున్నది.
సమస్యాత్మక ప్రాంతాల్లో 4 గంటల వరకే పోలింగ్ కొనసాగనున్నది. సిర్పూర్, చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందులో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ కొనసాగుతుందని ఈసీ తెలిపింది. 119 నియోజకవర్గాల్లో ఇందులో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు 19, ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు 12 ఉన్నాయి. ఎన్నికల్లో 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల్లో 221 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. 3,26,18,205 మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు.

1,63,13,268 పురుష ఓటర్లు.. 1,63,02,261 మహిళలు ఓటుహక్కును వినియోగించనున్నారు. 2,676 ట్రాన్స్‌జెండర్లు ఓటేయనున్నారు. 15,406 సర్వీస్ ఓటర్లు వేయనున్నారు. ఎన్నికలకు రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. ఇందులో 12వేల సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించింది. 27,094 వెబ్‌కాస్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 120 పోలింగ్ కేంద్రాలను దివ్యాంగులు నిర్వహిస్తుండడం విశేషం. అలాగే 597 పోలింగ్ కేంద్రాలను మహిళా సిబ్బంది. 119 కేంద్రాలను యువత నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోసం 644 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

## కర్నాటక కాంగ్రెస్ సర్కారుకు హైకోర్టు తలంటు..!



కాంట్రాక్టర్లను ఆత్మహత్యల వైపు నెట్టొద్దంటూ సూచన..!

బిల్లుల చెల్లింపులో అంత జాప్యం ఎందుకు?
కర్ణాటక కాంగ్రెస్ సర్కారుపై హైకోర్టు ఆగ్రహం
బెంగళూరు, నవంబర్ 29: చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను ముప్పుతిప్పలు పెడుతున్న కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై అక్టోబర్ 30న ఇచ్చిన తీర్పును అమలు చేయని ప్రభుత్వ సంస్థపై దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం.. బిల్లులు చెల్లించకపోవడంతో ఇప్పటికే ఇద్దరు కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఇక ముందు ఇది ఎంతమాత్రం కొనసాగరాదని చీఫ్ జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ కృష్ణ ఎస్ దీక్షిత్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కోర్టు ఆదేశించినా పట్టించుకోవడం లేదంటూ బృహత్ బెంగళూరు మహానగర పాలికపై మెస్సర్స్ నిక్షేప్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వేసిన కోర్టు ధిక్కారణ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం బిల్లుల చెల్లింపులో అసాధారణ జాప్యాన్ని తప్పుబట్టింది. ఈ కేసుకు సంబంధించి గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలు, సూచనలు పాటించాలని, ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశిస్తూ డిసెంబర్ 13కు కేసును వాయిదా వేసింది.

## 1.75 లక్షల ఉద్యోగులు ఓటేశారు..!

### హైకోర్టుకు ఈసీ రిపోర్ట్..!
### పోస్టల్ బ్యాలెట్‌పై హైకోర్టుకు నివేదించిన ఎన్నికల సంఘం

హైదరాబాద్, నవంబర్ 29
ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు సుమారు 1.75 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హకును వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలియజేసింది. ఎన్నికల విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందజేసే విషయంలో ఈసీ అధికారులు చర్యలు తీసుకోలేదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఎన్ సురేశ్ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది.
ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్‌దేశాయ్ వాదనలు వినిపిస్తూ.. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్లు అందజేశామని చెప్పారు. ఈ నెల 28వ తేదీ నాటికి 1.75 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటు హకును వినియోగించుకున్నారని వివరించారు. ఈసీ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌పై విచారణను మూసివేసింది.



## డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్..

న్యూఢిల్లీ, నవంబర్ 29: వచ్చే నెల 4 నుంచి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సభ ఆమోదం కోసం 18 బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. మహిళా రిజర్వేషన్ చట్టంలోని నిబంధనలు జమ్మూ %--% కశ్మీర్, పుదుచ్చేరికి వర్తించేలా రెండు బిల్లులతో పాటు ఐపీసీ స్థానంలో తెచ్చే మూడు చట్టాలకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.
కశ్మీరీ వలసదారులు, పాక్ ఆక్రమిత కశ్మీర్, షెడ్యూల్ తెగల నుంచి నిర్వాసితులైన వారికి చట్టసభలో ప్రాతినిధ్యం కల్పించే ఉద్దేశంతో ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న సభ్యుల సంఖ్యను 107 నుంచి 114కు పెంచే బిల్లును తీసుకురానున్నారు.

## మూడోసారి అధికారంలోకి వస్తాం..

కోసం సర్వశక్తులు ఒడ్డాయని ఆరోపించారు.
గతంతో తమ అభ్యర్థులు ఓడిపోయిన ములుగు, గోషామహల్ సహా ఖమ్మంలోని కొన్ని స్థానాలను కూడా ఈసారి బీఆర్‌ఎస్ గెలుబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్, కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి.. గజ్వేల్, హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ ఓడిపోతారని జోస్యం చెప్పారు. గోషామహల్, కోరుట్ల, కరీంనగర్, ఆదిలాబాద్ సహా పలు నియోజకవర్గాల్లో బీజేపీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ బలహీన అభ్యర్థులను నిలిపిందని ఆరోపించారు. నాంపల్లిలో ప్రచారం చేసిన రాహుల్‌గాంధీ గోషామహల్‌లో ప్రచారం చేయలేదని, కరీంనగర్, కోరుట్లలో రేవంత్ ప్రచారం చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రధాని మోదీ ప్రచారం పార్లమెంటు ఎన్నికల దృష్టిలోనే సాగిందని విమర్శించారు.

ఆ జిల్లాల్లో క్లీన్‌స్వీప్
ఈసారి ఉమ్మడి మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలను తాము స్వీప్ చేయబోతున్నట్టు కేటీఆర్ తెలిపారు. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ స్థానాలను నిలబెట్టుకుంటామని, ఖమ్మంలో ఈసారి ఆరేడు సీట్లు సొంతం చేసుకోబోతున్నట్టు వివరించారు. గతంలో 108 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయిన బీజేపీకి ఈసారి అంతకుమించిన భంగపాటు తప్పదని చెప్పారు. పొలిటికల్ టూరిస్టులు వచ్చిపోతుంటారని, ఈ గడ్డ బిడ్డ కేసీఆర్‌నే ప్రజలు తమ నాయకుడిగా ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి అడ్డుచెప్పని కాంగ్రెస్ పార్టీ రైతుబంధుకు మాత్రం అడ్డుచెప్పడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. టీహబ్‌లో నిరుద్యోగ యువతతో మాట్లాడినందుకు ఈసీ తనకు నోటీసులు ఇచ్చిందని, మంత్రి హరీశ్‌రావు రైతుబంధుపై మాట్లాడితే చర్యలు తీసుకోవాలి కానీ పథకాన్ని ఆపడం సరికాదని తెలిపారు. కర్ణాటకలో 'పవర్' ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పవర్‌లోకి వచ్చినా అదే పరిస్థితి ఉంటుందని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవిని గుంపుమేస్త్రీతో పోల్చిన నాయకులు అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు.

## బంగాళాఖాతంలో తుఫాను..

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
తెలంగాణకు వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. శనివారం ఆగ్నేయ బంగాళాఖాతంలో తుఫాన్ బలపడే అవకాశం ఉందని, ఈ తుఫాన్‌కు మయన్మార్ 'మిచౌంగ్' అని పేరు పెట్టిందని పేర్కొన్నది. దీని ప్రభావంతో వచ్చే నాలుగు రోజులు ఏపీ, తెలంగాణల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు పడతాయని చెప్పింది. హైదరాబాద్ అంతటా పొడి వాతావరణం ఉంటుందని, చలి తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.

చెన్నైలో కుండపోత
తమిళనాడు రాజధాని చెన్నైని భారీ వర్షాలు ముంచెత్తాయి. అల్ప పీడనం కారణంగా చెన్నై సహా ఉత్తర కోస్తా ప్రాంతాల్లో బుధవారం కుంభవృష్టి కురిసింది. తిరువల్లూరు, కాంచీపురం, చెంగల్‌పేట్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. రహదారులు నదులను తలపించడంతో చెన్నై ఐటీ కారిడార్ షోలింగనల్లూరు సహా పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల రైలుపట్టాలపై నీరు నిలిచిపోయింది. అంబత్తూరు-అవడి-అరక్కోణం సెక్షన్లలో సబర్బన్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. విమానాలు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తున్నాయి.

## ఉద్యమంలో పుట్టారు.. ఉద్యమంతోపాటే పెరిగారు..! బీఆర్‌ఎస్ వైపే కొత్త ఓటర్లు..!

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
తెలంగాణ మలిదశ ఉద్యమం మొదలైనప్పుడు పుట్టారు వాళ్లు. ఉద్యమంతోపాటే ఎదిగారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కళ్లారా చూశారు. ఉద్యమనాయకుడు కేసీఆర్ అంటే అంతులేని అభిమానం. మరోవైపు స్వరాష్ట్రంలో సర్కారు చేపట్టిన విద్యాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో లబ్ధి పొందుతున్నారు. ఇప్పుడు మొదటిసారి వారికి ఓటు హక్కువచ్చింది.. సారుపై అభిమానాన్ని చాటుకొనే అవకాశమూ వచ్చింది.

తమ మొదటి ఓటు ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా ఉండాలనే అభిలాష, సెంటిమెంట్ వారిని ఊరిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి కొత్తగా 9,99,667 మంది యువతీయువకులు ఓటు హక్కును పొందారు. వారిలో 5,70,274 మంది యువకులు కాగా, 4,29,273 మంది యువతులు, 120 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. అత్యధికంగా ఖమ్మం నియోజవకర్గంలో 13,599 మంది ఉండగా, అత్యల్పంగా భద్రాచలం నియోజకవర్గంలో 2808 మంది ఉన్నారు. ఓటు హక్కు పొందినవారంతా దాదాపు 2000 సంవత్సరం తరువాత పుట్టిన వారే కావడం గమనార్హం. వీరంతా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి సాక్షిభూతాలుగా నిలిచారు. ఇప్పుడు ఈ కొత్త ఓటర్లు తమ తొలిఓటును కేసీఆర్ సారుకే వేయాలని సంకల్పించారు.

సంక్షేమఫలాలు..
కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీయువకుల్లో అత్యధికులు ఉన్నతవిద్యనభ్యసిస్తున్నారే. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్ల కాలంలోనే కల్పించిన విద్యా అవకాశాలతో లబ్ధిపొందుతున్నవారే వీరిలో ఎక్కువగా ఉన్నారు. వీరిలో యువతుల సంఖ్య అధికం. గురుకులాల ద్వారా డిగ్రీ, ఇతర వృత్తివిద్యాకోర్సులను అభ్యసిస్తున్నారు. ఐటీ రంగంలో వస్తున్న ఉపాధి అవకాశాలతో కూడా యువతీయువకులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో లబ్ధి చేకూరుతున్నది.

ఐటీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేయడం, హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా జిల్లా కేంద్రాలకు కూడా విస్తరింపచేయడం యువతను ఆకట్టుకుంటున్నది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరుపై సానుకూల దృక్పథాన్ని ఏర్పరుస్తున్నది. యువతులకు విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న హాస్టల్ సదుపాయాలు ఎన్నో. అదీగాక వివాహాలకు కల్యాణలక్ష్మీ, అటు తరువాత కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి తదితర సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందిన వారిలో కూడా కొత్త ఓటర్లు ఉన్నారు. ఒకవైపు ఉద్యమనాయకుడు, మరోవైపు సంక్షేమఫలాలు అందుకున్న కృతజ్ఞత ఇలా అన్నివిధాలుగా కొత్త ఓటర్లు కేసీఆర్‌కే తమ మొదటి ఓటు వేసేలా పురికొల్పుతున్నది.

కాలేజీల్లో డిబేట్లు.. నిర్ణయాలు
మొదటి ఓటును ఎవరికి వేయాలి? అనే అంశంపై పలు ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ కాలేజీల్లో యువతీయువకులు ప్రత్యేక చర్చలు నిర్వహించినట్టు తెలిసింది. ఈ చర్చల్లో ఏ పార్టీ ఏమిటి? ఆ పార్టీ చరిత్ర ఏమిటి? చేసిన అభివృద్ధి ఎంత? భవిష్యత్ భరోసా ఏమిటి? అనే అంశాలపై చర్చించారు. అందులో దాదాపు 95శాతం మంది వరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనే సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేయడంతోపాటు, బీఆర్‌ఎస్‌కే ఓటేయాలని అభిప్రాయపడ్డారు. ఆ మేరకు తీర్మానాలు కూడా చేసుకున్నామని పలువురు యువతీయువకులు వెల్లడించారు. ఊర్లకు వెళ్లి తాము ఓటు వేయడంతోపాటు, కుటుంబీకులను కూడా ఆ దిశగా ఓటేయించాలని, ప్రోత్సహించాలని కూడా బృందచర్చల్లో యువతీయువకులు చర్చించుకోవడం విశేషం.

# అసెంబ్లీ ఎన్నికల జిల్లాలో భారీగా పోలీస్ భద్రత

## పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్






**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు సెయింట్ జోసెఫ్ స్కూల్, ఖమ్మం రూరల్ మండలం శ్రీ చైతన్య ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %ౘ% రీసెర్చ్ కాలేజ్ లో సిద్ధంగా వున్న జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు మధ్యప్రదేశ్ ,ఒరిస్సా రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కమిషనర్ మాట్లాడి...ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 390 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు ?చేర్చేలా బందోబస్తు చేపట్టారని, పోలింగ్ తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లు తమ ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్, పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ యొక్క 100 మీటర్ల వ్యాసార్థంలో గుమిగూడడం/వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడలన్నారు. పోలీస్ స్టేషన్, SHO, మొబైల్ పార్టీ ఇంచార్జ్ , QRT/SST మొదలైన ముఖ్యమైన ఫోన్ నంబర్‌లను సిబ్బందికి ఇచ్చిన డ్యూటీ పాస్‌పోర్ట్ పొందుపరిచినట్లు తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మీ పరిధిలోని మొబైల్ పార్టీకి లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలన్నారు.ఓటర్లను క్యూలైన్లో నిలబెట్టాలని, అగ్గిపెట్టెలు, యాసిడ్, సెల్ ఫోన్లు, ఇంక్ పెన్నులు, నీళ్ల సీసాలు, మారణాయుధాలు, తుపాకీలు మొదలైన నిషేధిత పదార్థాలతో ఎవరినీ పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతించవద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించకూడదన్నారు.144 సెక్షన్ అమలులో వున్న నేపథ్యంలో గుంపులుగా వుండకుండా చూడాలన్నారు.

# జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి..

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పీ గౌతమ్











**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్ )**

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, స్థానిక సెంట్ జోసెఫ్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ, వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన వైరా నియోజకవర్గ, మధిర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మధిర నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1456 పోలింగ్ కేంద్రాలలో 12 లక్షలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తార భారీ మెజారిటీతో గెలవడం ఖాయం : ప్రసన్న జిత్ కాలే

**మద్నూర్ /కామారెడ్డి**



జుక్కల్ నియోజక వర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తార అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గెలవడం ఖాయం అని రాష్ట్ర బీజేపీ కోఆర్డినేటర్ ప్రసన్నజిత్ కాలే తెలిపారు. ఎన్నికల ప్రచారంలో గ్రామాలలో అరుణ తార కు ప్రజల మద్దతు స్పష్టంగా ఏర్పడ్డదాని తెలిపారు. గతంలో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అరుణ తార గ్రామాలకు మౌలిక వసతులు, సదుపాయాలు, రోడ్ల వ్యవస్థ, నీళ్ల ట్యాంకు లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, మురికి కాలువలు తదితరుల అభివృద్ధి పనులు చేసి పేరు ప్రాక్యత సాధించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు కూడా అందరి సహకారం మరియు ఆశీర్వాదం తో ఓటర్లు కమలం గుర్తుకు ఓటు వేసి విజయంలో భాగస్వామ్యం కావడం తో పాటు జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి లో పాలు పంచుకోవడం జరుగుతుందని తెలిపారు. సోనాల గ్రామానికి చెందిన ప్రస్సన్న జిత్ కాలే బీజేపీ సీనియర్ నాయకుడు ఇక్కడ ప్రాంతం లో మంచి సంబంధాలు ఉండటం తో ప్రసన్నజిత్ కాలే ప్రచారం అరుణ తార గెలుపులో ఒక పాత్ర వహించినట్టుగా ఉంటాది. ఎన్నికల ప్రచారం భాగంగా ముంబయి నుండి సోనాలకు వచ్చి ప్రతి రోజు అరుణ తార ఎన్నికల ప్రచారం లో పాల్గొనడం జరిగింది.

## బీఎస్పీ నాయకులపై దుష్ప్రచారం చేస్తే ఖబర్దార్

### – పెద్దపల్లి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష

### నాయకులు పెద్దపల్లి జెడ్పీటీసీ బండారి రామ్మూర్తి



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 29 అక్షరం న్యూస్**

బీఎస్పి కి చెందిన నాయకుల పైన దుష్ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు పెద్దపల్లి నియోజకవర్గం బిఎస్పీ అభ్యర్థి దాసరి ఉష, నాయకుడు పెద్దపల్లి జెడ్పీటీవీ బండారి రామ్మూర్తి, పెద్దపల్లి మాజీ జెడ్పీటీసీ ఈర్ల కొమురయ్య హెచ్చరికలు చేశారు. బుధవారం రాత్రి పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో బిఎస్పీ అభ్యర్థి గెలుస్తుందని భావనతో, తమ పార్టీలో ఉన్న నాయకులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పార్టీ మారుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇది తగదని వారు అన్నారు. తమ పార్టీకి చెందిన యువకులు, మహిళలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. మా జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహిళలంతా ఏకమైతే ఆ నాయకులు గాల్లో కొట్టుకపోతారని హెచ్చరించారు. మమ్మల్ని పీకేది ఏం లేదని హెచ్చరించారు. ఒక ఆడబిడ్డగా నేను ఎమ్మెల్యేగా పోటీ చేస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. తమ సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలారా రేపు జరిగే ఎన్నికల్లో ఈ ఆడబిడ్డకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ మొలుమురి చంద్రశేఖర్, బాల కళ్యాణ్ పంజా, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు పోతాని పురుషోత్తం, బొంకురి సురేందర్ సన్నీ, రాజ%శ్రీ% మహంతా కృష్ణ, మరిపల్లి సతీష్, సిరవేణి స్వప్న, బీఎస్పి అసెంబ్లీ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ వస్త్ర పరిశ్రమను అభివృద్ధి చేస్తా

### –రోడ్ షో లో హామీ ఇచ్చినా మంత్రి కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 29 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల నియోజకవర్గం సిరిసిల్ల పట్టణములో బిఆర్ఎస్ అభ్యర్థి కేటీఆర్ రోడ్ షో లో ప్రసంగిస్తూ కాటన్ వస్త్ర పరిశ్రమను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాటన్ వస్త్ర పరిశ్రమ వస్త్ర వ్యాపార సంఘం, యారన్ అసోసియేషన్, కాటన్ క్లాత్ ఉత్పత్తి దారుల సంఘం, సైజింగ్ అసోసియేషన్, కాటన్ డెయింగ్ అసోసియేషన్, సభ్యులు, అసాములు మరియు కార్మికులు తమ అమూల్యమైన ఓటు ను కేటీఆర్ గుర్తు కారు గుర్తుకు వేసి అత్యధిక భారీ మేజారిటితో గెలిపించ గలమని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాటన్ వస్త్ర పరిశ్రమ మరియు అనుబంధ సంఘాల నాయకులు తాటిపాముల దామోదర్, పిస్కా మధు, గడ్డం విట్టల్, ఏనుగుల ఎల్లయ్య, గౌడ రాజు, కోడం అశోక్, చిప్ప పోశెట్టి, సాప గణేష్, చిటికెన్ కనుకయ్య, బైరి సత్యనారాయణ, పులి రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ కుంకుమేశ్వరాలయంలో కార్తీకమాస పూజలు.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 29, అక్షరం న్యూస్.**



పరకాల పట్టణంలో ప్రసిద్ధ శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ ప్రత్యేక పూజలు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తిక మాసములో భాగంగా బుధవారం రోజు పరకాల పట్టణ బిఆర్ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి –వెంకటేశ్వర్లు దంపతులచే మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అల్పాహార కార్యక్రమదాత ఇరుకుల్ల శ్రీలత –శ్రీధర్ దంపతులు వరంగల్ వాస్తవ్యులు స్వామివారి దర్శనముకు వచ్చిన భక్తులకు సేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, వంశానుగత అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య భక్తులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గంలో ఉత్కంఠ పోరు...

## చతుర్ముఖ పోటీలో విజయం ఎవరిదో!?... నేడే ఎన్నికలు









**జ్యోతి నగర్ నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం నాలుగో సారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠ పోరునెలకొంది. ఈ నియోజకవర్గంలో 2009 నుంచి మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో రెండుసార్లు ఇండిపెండెంట్ ఒకసారి టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో ఓటర్లు ప్రత్యేక శైలితో ఆలోచిస్తూ ఉంటారు. ప్రస్తుత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కాంగ్రెస్ పార్టీ నుంచి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ బిజెపి నుంచి కందుల పాలకుర్తి జెడ్ పి టి సి కందుల సంధ్యారాణి స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పోటీలో ఉన్నారు. బిజెపి అభ్యర్థిగా భావించిన సోమారపు సత్యనారాయణ ఎన్నికలకు పది రోజుల ముందు బిజెపికి రాజీనామా చేశారు. ఈ అవకాశాన్ని అందుకొచ్చుకున్న జెడ్పిటిసి కందుల సంధ్యారాణి బిజెపి పార్టీ టికెట్ తెచ్చుకున్నారు. తనకు టికెట్ రాలేదని భావించిన సంధ్యారాణి టిఆర్ఎస్ కు రాజీనామా చేసి ఇండిపెండెంట్గా పోటీ చేయాలని నిర్ణయించుకుంది. అనూహ్యంగా ఆమెకు బిజెపి టికెట్ లభించింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం పోరు రవసవత్తరంగా మారింది. ప్రధాన పోటీ కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్యనే ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే రెండు వర్గాలు భారీగా ప్రచారం నిర్వహించాయి. టిఆర్ఎస్ పార్టీకి ఉన్న పార్టీ క్యాడర్ బూత్ స్థాయిలో ఉన్న కమిటీలు వీధి వీధి నా గులాబీ మయంగా మారిపోయింది. రోజు వాడవాడలా కార్యకర్తలు ఇల్లు తిరిగి ప్రచారం నిర్వహించారు దానికి తోడు కుల సంఘాల సమావేశాలు యూనియన్ లతో సమావేశాలు నిత్యం ప్రచార పర్వంలో మునిగిపోయారు. ఈనెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రావడం బహిరంగ సభ విజయవంతం కావడంతో టిఆర్ఎస్ శ్రేణులు మరింత సంతోషపడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ కూడా భారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ సభ తీన్మార్ మల్లన్న రోడ్ షో ఆయనకు కలిసి వచ్చే అంశాలని కాంగ్రెస్ శ్రేణులు మరింత ఉత్సాహంతో ముందుకు పోయారు. బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి కూడా ప్రచారంలో ఏమాత్రం తీసిపోలేదు. బిజెపి ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ గోదావరిఖనిలో బహిరంగ సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ కూడా స్వతంత్ర అభ్యర్థిగా శక్తి వంచన లేకుండా పార్టీల అభ్యర్థులతో పోటీపడి నిర్వహించారు. ఆయన తనకున్న ఓటర్లు క్యాడర్ అనుచర వర్గం అనుభవం తో సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రచారం ముమ్మరంగా చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి అంబటి నరేష్ యాదవ్ మొదటిసారి ఉత్సాహంగా ఎన్నికల బరిలో దిగి ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. ఈసారి ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులు పార్టీలు మారారు. రోజు ముమ్మరంగా ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి చేరుతూ కండవాలు కప్పుకునే కార్యక్రమాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఎన్నికలు ప్రారంభం కాకముందే ముఖ్య నాయకులు పార్టీలు మారగా ఎన్నికల ప్రచార సమయంలో చివరి రోజు వరకు కూడా పార్టీలు మారుతూనే ఉన్నారు. ఈసారి ఎన్నిక లో రామగుండం నియోజకవర్గం ఆవిర్భావ సమయం నుంచి నాలుగోసారి సోమారం సత్యనారాయణ కోరు కంటి చందర్ పోటీపడుతుండగా, మూడవసారి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పోటీ చేస్తున్నారు. తొలుత2009 ఎన్నికల్లో సోమారం సత్యనారాయణ ఇండిపెండెంట్గా పోటీ చేసి విజయం సాధించారు. రెండవ స్థానంలో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి కౌశికహరి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. ఆ తర్వాత2014 ఎన్నికల్లో ఆయన టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసే విజయం సాధించగా కోర్ కంటి చందర్ రెండో స్థానంలో నిలిచారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి సోమవారం సత్యనారాయణ ఓడించి చందర్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రస్తుతం ప్రధాన పోటీ దారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ 2009, 14 లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి పొందలేకపోయారు. 2014లో ఇండిపెండెంట్గా పోటీ చేశారు. 2018లో మొదటిసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలి జాబితాలోనే టికెట్ సాధించి అంతకుముందు సంవత్సరం నుంచే ప్రచార కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో తిరిగారు. కందుల సంధ్యారాణి కూడా గతంలో రెండు సార్లు తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీని కోరింది ఆమె అవకాశం లభించకపోవడంతో ఈసారి బిజెపి టికెట్ సాధించి తొలిసారి ఎమ్మెల్యే రేసులో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీ స్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో కెసిఆర్ నాయకత్వంలోని భారత రాష్ట్ర సమితి మూడోసారి విజయం సాధించి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటాడనే భావన కూడా వ్యక్తం అవుతుంది. ఇదిలా ఉండగా రామగుండం నియోజకవర్గం నుంచి ఈసారి 23 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. గత కొంతకాలంగా ఎన్నికలకు ముందే ప్రచారం చేపట్టిన తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థిగా గొర్రె రమేష్ తనదైన శైలిలో ప్రచార కార్యక్రమాలు ముగించారు. జన శంఖారావం పార్టీ అభ్యర్థిగా పి జీవన్ రావు న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా వేముల అశోక్ తెలంగాణ విద్యార్థుల పార్టీ అభ్యర్థిగా తమ్మెర మన్మోహన్ ధర్మ సమాజ్ పార్టీ నుంచి పులిపాక రాజ్ కుమార్ పిరమిడ్ పార్టీ నుంచి వేద భూషణం స్వతంత్ర అభ్యర్థులుగా గజల్లి వెంకటేశ్వర్లు లింగాల శేఖర్, మంచి కట్ల దయాకర్ ప్రచార రథాలతో ప్రచారం నిర్వహించారు. మహిళలతో ఊరేగింపులు కూడా నిర్వహించారు. ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు కూడా కొనసాగాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులైన చందర్, మఖాన్ సింగ్ అనుచర వర్గం పాత చరిత్రను తవ్వి తీసుకుంటూ ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ ప్రచార మాధ్యమాల్లో ఈ విమర్శలు తారస్థాయికి చేరుకున్నాయి. పోలీస్ కేసుల వరకు వెళ్లాయి కూడా. మొదటిసారిగా రామగుండం నియోజకవర్గంలో ఒకే రోజు రెండున్నర కోట్ల రూపాయల డబ్బు పట్టుబడింది. ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరకడం సంచలనం సృష్టించింది. ఈసారి అభ్యర్థులు పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేస్తారని విస్తృత ప్రచారం జరిగింది. గురువారం జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఎటు మొగ్గు చూపుతారో ఊహకందని విధంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. రామగుండం నియోజకవర్గం లో మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు రెండు మండలాలు ఉన్నాయి. మొత్తం రెండు లక్షల 21 వేల పంతొమ్మిది మంది ఓటర్లు ఉన్నారు. ఒక లక్ష 11200 మంది పురుషులు కాగా ఒక లక్ష 9 వేల 794 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. సింగరేణి కార్మికులు ఎన్టిపిసి కార్మికులు కేశవరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు యువకులు విద్యార్థులు కొత్తగా ఓటు హక్కు పొందిన దాదాపు 5000 మంది యువతి యువకులు ఎవరికి ఓటు వేస్తారో ఉత్కంఠ గా ఉంది. ఓటింగ్ శాతం ఈసారి పెరిగే అవకాశం ఉంది.

# హుస్నాబాద్ లో ముమ్మాటికీ ఎగిరేది గులాబీ జెండానే...

**-హుస్నాబాద్ అభివృద్ధికి దిక్సూచి.. ఈ ఎన్నికలు..**
**-హుస్నాబాద్ ప్రజల అభిమానం వెలకట్టలేనిది..**
**-హుస్నాబాద్ ప్రజలతో నాకున్నది భావోద్వేగ అనుబంధమే..**
**-గడచిన పదేళ్లలో అభివృద్ధి, సంక్షేమమే,లక్ష్యంగా పనిచేశా..**
**-హుస్నాబాద్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశా..**
**-హుస్నాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్.**

**హుస్నాబాద్/సిద్దిపేట,నవంబర్ 29(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ లో ముమ్మాటికీ గులాబీ జెండా ఎగురుతుందని అని హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీ అర్ ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ అన్నారు. నేడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గ భవిష్యత్తును ఈ ఎన్నికలు నిర్దేశించనున్నాయి. ఈ నేపథ్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీ అర్ ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ తన అనుభవాలను, భావాలను పాత్రికేయులతో పంచుకున్నారు.

-ప్రచారం పూర్తయింది కదా! ప్రచారం ఎలా జరిగింది? ప్రజల స్పందన ఎలా ఉంది?

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సందర్శించి వాడవాడలా ప్రచారం చేయడం జరిగింది. అలాగే.. పట్టణంలోని అన్ని వార్డులను సందర్శించాం. ప్రచారం చేసాం. ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభించింది. చాల గ్రామాల్లో గ్రామస్తులంతా తరలివచ్చి ఆశీర్వదించారు. మంగళహారతులతో బతుకమ్మలతో స్వాగతం పలికారు. సి ఎం కేసీఆర్ నాయకత్వంలో బీ ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించాం. మా మేనిఫెస్టోను ప్రజలు విశ్వసిస్తున్నారు. గ్రామగ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు. గులాబీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మా గులాబీ సైనికులు గ్రామగ్రామాన కదం తొక్కారు. పెద్ద ఎత్తున డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ.. అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓట్లడిగారు. సిఎం కేసీఆర్ మొదటి ఎన్నికల ప్రచార, ప్రజా ఆశీర్వాద సభ హుస్నాబాద్ లోనే జరిగింది. గ్రామాన గులాబీ కార్యకర్తలు కదం తొక్కారు. నాకు అండగా నిలిచారు విస్తృత ప్రచారం చేశారు. అంకిత భావంతో ఐక్యతతో పని చేశారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటా.

-మీకు గెలుపు అవకాశాలు ఏవిధంగా ఉన్నాయి?

హుస్నాబాద్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే.. నాకు హుస్నాబాద్ ప్రజలు రెండు సార్లు అవకాశం కల్పించారు. ఆదరించారు. హుస్నాబాద్ ప్రజల రుణం తీర్చుకోలేనిది. వారు చూపించే ప్రేమాభిమానాలు మరచిపోలేనివి. హుస్నాబాద్ ప్రజలు కల్మషం లేని మనుషులు. వారి మనసులు స్వచ్ఛమైనవి. వారితో నాకున్నది భావోద్వేగ అనుబంధమే.. ఖచ్చితంగా గెలుపు బీ ఆర్ ఎస్ పార్టీదే.

-గడచిన పదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు?

మీకు తెలుసు. 2014 కు ముందు హుస్నాబాద్ వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. రోడ్లు ఉండేవి కాదు, తాగునీరు లేక జనం మైళ్ళ దూరం నడిచి బిందెలతో నీళ్లు తెచుకునేవారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కోకొల్లలు. నీళ్ల కోసం బోర్లు వేసేవాళ్ళు. అభివృద్ధికి ఆమడ దూరంలో హుస్నాబాద్ ఉండేది. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గోదావరి జలాలు వచ్చాయి. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసాం. కాంగ్రెస్ కుట్రలతో అది ఇంకా ప్రారంభం కాలేదు. ఎన్నికల తర్వాత దాన్ని ప్రారంభించి తీరతాం. గురుకుల పాఠశాలలు తీసుకువచ్చాం. ప్రభుత్వ పాలిటెక్నిక్ తెచ్చాము. హుస్నాబాద్ ను రెవిన్యూ డివిజన్ గా చేసాం. విద్యుత్ డీ ఈ కార్యాలయం తీసుకువచ్చాం. కొత్త మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం జరుగుతోంది. హుస్నాబాద్ మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయి. బంజారా భవనం నిర్మాణములో ఉంది. మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. పివి స్వగ్రామం వంగరను అభివృద్ధి చేసాం. రైతువేదికల నిర్మాణం జరిగింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు పూర్వ వైభవం తీసుకు వచ్చాం. మిషన్ భగీరథ ద్వారా గడపగడపకు నీళ్లు వస్తున్నాయ్. చెక్ డ్యాములు నిర్మించాం. భూగర్భ జలాలు పెరిగాయి. కొత్త సబ్ స్టేషన్లు నిర్మించాం. లో వోల్టేజి సమస్య తీరింది. హుస్నాబాద్ ఆసుపత్రిని బాగుచేసాం. సర్జరీలు జరుగుతున్నాయి. కొత్త పి హెచ్ సి లు, సబ్ సెంటర్లు వచ్చాయి. డయాలిసిస్ కేంద్రం వచ్చింది. ఇండోర్ స్టేడియం, కళాశాలల భవనాలు పూర్తి చేసాం. ఆర్ అండ్ బి పంచాయతీ రోడ్లు బాగయ్యాయి. కొత్త గ్రామపంచాయతీ భవనాలు నిర్మించాం. అక్కన్నపేట కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేసాం. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాము. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, శనిగరం ప్రాజెక్టు, సింగరాయ ప్రాజెక్టు.. లతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేందుకు శిక్షణ ఇచ్చాం. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సొంత నిధులతో చేసాం. గిరిజన ప్రాంతాల్లో రోడ్లకు రూ. 60 కోట్లు తెచ్చాము. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసాం. సి ఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఎంతగానో నియోజకవర్గ అభివృద్ధికి సహకరించారు.

-మీ విజయానికి దోహదం చేసే అంశాలు?

హుస్నాబాద్ నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ అత్యంత బలంగా ఉంది. ఏ పార్టీకి లేని బలం బలగం బీ ఆర్ ఎస్ పార్టీకి ఉన్నాయి. యాభైవేల మంది క్రియాశీల కార్యకర్తలు అంకిత భావంతో మా పార్టీకి ఉన్నారు. 90 వేల మంది రైతు బంధు, రైతుబీమా లబ్దిదారులు, 50 వేల మంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు, 13 వేల మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ బీ ఆర్ ఎస్ పార్టీ తన బలాన్ని చూపించింది. స్థానిక సంస్థల ప్రతినిధులంతా బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. యూత్ విభాగాన్ని, సోషల్ మీడియాను నా కుమారుడు ఇంద్రనీల్ సమన్వయం చేసారు. అందరూ ఐక్యంగా పార్టీ విజయం కోసం పనిచేశాం. ప్రణాళిక బద్దంగా పనిచేశాం. అన్ని అవాంతరాలను అధికమించాం. ప్రజల్లో మాపట్ల సానుకూల స్పందన లభించింది. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి మా హయాంలో జరిగిందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గడచిన పదేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశా. అందరికి అందుబాటులో ఉంటూ... సబ్బండ వర్ణాలతో మమేకమై పని చేశా. హుస్నాబాద్ లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాం. అందరూ నా వాళ్ళు అనుకుని పనిచేశాను. ఇవన్నీ నా విజయానికి దోహదం చేస్తాయని భావిస్తున్నా.

-మీ ప్రత్యర్థుల విమర్శలకు మీరిచ్చే సమాధానం?




మా ప్రత్యర్థులకు ఇక్కడి విషయాలు తెలియవు. ఇక్కడి విషయాలపై అవగాహన లేదు. ఇక్కడ పనిచేసిన వాళ్లు కాదు. ఎన్నికల కోసం నెలరోజుల క్రితం వచ్చిన ప్యారాచూట్ నేతలు. మా ప్రత్యర్థులు కేవలం రాజకీయ లబ్దికోసమే ఆరోపణలు చేస్తున్నారు తప్ప అందులో వాస్తవం లేదు. ఇది వాళ్లకు కూడా తెలుసు. 2014 కు ముందు ఇక్కడి పరిస్థితి ప్రస్తుత పరిస్థితి అందరికి తెలుసు. హుస్నాబాద్ ఎంతో మారిపోయింది. ఇక్కడి రాజకీయ వాతావరణం కూడా మారిపోయింది. గతంలో కాంగ్రెస్, వామపక్షాలు ప్రాతినిధ్యం వహించినప్పుడు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. ఇక్కడి ప్రజలకు అభివృద్ధి ఫలాలు నాడు అందలేదు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణల్లో అర్థం లేదు. వారు కేవలం రాజకీయ ప్రత్యర్థులుగా విమర్శలు చేస్తున్నారు తప్ప.. వారి విమర్శలు వాస్తవదూరమైనవి. దీన్ని జనం కూడా గ్రహించారు. అభివృద్ధి జరిగిందని జనం అంటున్నారు. కానీ ప్రతిపక్షాలకు అభివృద్ధి కలిపించడం లేదు. గడచిన పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించాం. శాంతిభద్రతల పరంగా ఎంతో సంయమనంతో.. వ్యవహరించాం.. ఇక్కడ కొట్లాటలు లేకుండా చేసాం. మంచి గుణాత్మక వాతారవరణం కొనసాగించాం. ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేసాం. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రజలకు అందేలా చేసాం. నేను మాటల మనిషిని కాదు. చేతల మనిషిని. నాకు ప్రజాసేవ మాత్రమే తెలుసు. రాజకీయాల్లో హుందా తనం అవసరం. ఇవన్నీ ఎన్నికల వరకే.. ఎన్నికల తర్వాత అంతా నావాళ్ళే అని భావిస్తాను.

-మీరిచ్చే ఎన్నికల హామీలు ఏమిటి?

మీకు తెలుసు. మేము ఎన్నికల్లో హామీలు ఇవ్వని అంశాలు కూడా చాలా చేసి చూపించాం. నేను మాటల మనిషిని కాదు.. చేతల మనిషిని.. కొందరు బాండ్ పేపర్లపై హామీలు రాసి ఇస్తున్నారు. అంటే.. వాళ్ళను జనం నమ్మడం లేదు. ప్రతిపక్ష నేతలు ఎన్నికల హామీలు ఇస్తున్నారు. వాళ్ళ మాటలు వింటుంటే.. ప్రజలకు నమ్మశక్యం కావడం లేదు. ప్యారాచూట్ నేత ఒకరు హుస్నాబాద్ కు మెడికల్ కాలేజీ తెస్తామని చెప్తున్నారు. కేవలం ఇది ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప వాళ్లకు చిత్తశుద్ధి లేదు. నిజంగానే వాళ్లకు చిత్తశుద్ధి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వాళ్ళు తట్టెడు మట్టి కూడా తీయలేదు. కానీ ఇప్పుడు ఉత్తర కుమారుని ప్రగల్బాలు పలుకుతున్నారు. ప్రజలు కాంగ్రెస్ తీరును గమనిస్తున్నారు. ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే.. పరిశ్రమల స్థాపనకు, ప్రభుత్వ వృత్తి విద్యాసంస్థల స్థాపనకు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా.. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత తీర్చిదిద్దుతా.మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తా. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా.

-ప్రభుత్వ వ్యతిరేకత ఉందా?

ప్రభుత్వ వ్యతిరేకత అన్నది బ్రహ్మ పదార్థం. అది ప్రతిపక్ష కాంగ్రెస్ ఊహించుకుంటున్న..ఊహాజనిత విషయం. ఇందులో వాస్తవం లేదు. అది అర్థం పర్థం లేని అంశం. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడా లేదు. ప్రజలు కాంగ్రెస్ పైనే వ్యతిరేకతతో ఉన్నారు. కాంగ్రెస్ హయాంలో తాగునీరు, సాగునీరు ఇవ్వలేదు. కరెంటు ఇవ్వలేదు. ఎప్పుడు కరెంటు వస్తుందో.. పోతుందో తెలిసేది కాదు..రోడ్లు బాగా ఉండేవి కాదు. ప్రజలు కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు పడ్డారు. అందుకే పదేళ్లు ప్రజలు కాంగ్రెస్ ను దూరం పెట్టారు. ప్రజలు రైతులు కాంగ్రెస్ కష్టాల నుండి బయటపడ్డారు. కాంగ్రెస్ వస్తే... మళ్ళీ ప్రజలకు చీకట్లే.. ఆరు గ్యారంటీలు ఏమో గాని.. ఆరు నెలలకో ముఖ్యమంత్రి ఖాయం.. ఈ రాష్ట్రాన్ని నడిపించి అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే సత్తా కాంగ్రెస్ కు, ఆ పార్టీ నాయకులకు లేదు. ప్రజల్లో విశ్వసనీయత కాంగ్రెస్ కు లేదు. ప్రజలు బీ ఆర్ ఎస్ ను విశ్వసిస్తున్నారు.

-ప్రజలకు మీరిచ్చే సందేశం

హుస్నాబాద్ ప్రజలు విజ్ఞులు. సౌమ్యులు. మంచి వాళ్ళను ఇక్కడి ప్రజలు ప్రేమ, ఆప్యాయతతో పలకరిస్తారు. ఆదరిస్తారు. వారికి తెలుసు హుస్నాబాద్ కు ఎవరేం చేసారో.. మరొక్కసారి వారికి శిరసు వంచి నమస్కరించి వేడుకుంటున్నా.. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మకండి. ఆరునూరైనా రాబోయేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వం. మరోసారి సి ఎం గా కేసీఆర్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. హుస్నాబాద్ కు మంచి భవిష్యత్తు ఉంది. ఇది మూడు జిల్లాలకు విస్తరించి.. నాలుగు జిల్లాలకు కూడలిగా ఉంది. హైవే రోడ్డు నిర్మాణం జరగబోతోంది. అక్కడ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉండి సి ఎం గా కేసీఆర్ ఉన్నప్పుడు ఇక్కడ కూడా బీ ఆర్ ఎస్ ప్రాతినిధ్యం వహిస్తే.. అభివృద్ధి పరుగులు పెడుతుంది. లేకుంటే .. హుస్నాబాద్ లో అభివృద్ధి యజ్ఞం ఆగిపోతుంది. ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తే.. మరో పదేళ్లు హుస్నాబాద్ అభివృద్ధిలో వెనక్కి వెళ్తుంది. ఈ విషయాన్ని ఇక్కడి ప్రజలు, విద్యావంతులు గుర్తించాలి. పదేళ్లుగా హుస్నాబాద్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటూ సేవలందిస్తున్నా.. మరోసారి ప్రజలు అండగా ఉంటారనే, ఆదరిస్తారనే.. ధీమా నమ్మకం విశ్వాసం నాకున్నాయి. ఈ ఎన్నికల్లో వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధికి, సంక్షేమానికి ఓటు వేయాలని కోరుతున్నా అని అన్నారు.

# ఎన్నికల దృష్ట్యా 219 మంది బైండోవర్ లు , 230 కేసుల నమోదు

## ఎక్సైజ్ సిఐ ఎం పి ఆర్ చంద్రశేఖర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /నవంబర్ :29**

శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎల్లారెడ్డి పేట ఎక్సైజ్ శాఖ ఎల్లారెడ్డి పేట పరిధిలోని ఎల్లారెడ్డి పేట , గంభీరావుపేట ,కోనరావుపేట, ముస్తాబాద్ వీర్నపల్లి మండలాల్లో ఎక్సైజ్ నేరాలపై గట్టి నిఘా ఉంచినట్లు ఎక్సైజ్ సిఐ. ఎం.పి.ఆర్ చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారాయి తయారు, రవాణా, సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. నాటుసారాయి తయారీ దారులను ,నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం పటిక అమ్మేవారిని అనుమానస్పద వ్యక్తులను గుర్తించి సంబంధిత తహసీల్దార్ ల ముందు బైండోవర్లు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించామన్నారు. వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేశామన్నారు. టాస్క్ ఫోర్స్ , ఎన్ఫోర్స్మెంట్ సహాకారంతో చర్యలు తీసుకున్నమన్నారు. ఎన్నికల షెడ్యూల్ నుంచి ఇప్పటి వరకు 230 కేసులు నమోదు చేసి , 59,269 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి , 73 లీటర్ల నాటుసారాయి , 198 లీటర్ల మద్యం , 231 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నారు. బెల్లం 277 కిలోలు, రెండు ఆటోలు, ఐదు బైక్ లను పట్టుకున్నమన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి వరకు సంబంధిత తహసీల్దార్ ల ముందు 219 మందిని బైండోవర్ లు చేశామని ఎల్లారెడ్డి పేట ఎక్సైజ్ సిఐ.ఎంపిఆర్ చంద్రశేఖర్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ నాయకుని ఇంటిపై పోలీసు అధికారులు సోదాలు

**జఫర్ గడ్, నవంబర్29, అక్షరంన్యూస్ :**

జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఇంటిపై పోలీసు, స్పెషల్ అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ..మా ఇంటి వద్ద పోలీసుల హల్ చల్ దాదాపు ముడు గంటల పాటు ఇంట్లో సోదలు నిర్వహించి మహిళలు ఉన్నారు. అని చూడకుండా భయ బ్రాంతులకు గురిచేసిన ఏలెక్షన్ ఆపిసర్స్ పోలీసులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపు కోసం పని చేస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యని గృహనిర్బంధం చేసిన పోలీసులు వారి కుటుంబ సభ్యులను కలవడానికి వచ్చిన కార్యకర్తలను చెదరగొట్టినా పోలీసులు పోలీసుల సహాయంతో భయ బ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్న కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం కష్టపడుతు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికిరెప్పల కాపాడుతున్న మంచాల ఎల్లయ్యను ఇబ్బంది పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరాని హెచ్చరించారు.మంచాల ఎల్లయ్యకి ఏం జరిగిన కడియం శ్రీహరిదే బాధ్యత అని అన్నారు.



# నవంబర్ 30 పోలింగ్ రోజు ఈవిఎం పరికరాల తరలింపు, వాహనాలు, భద్రత బలగాల ఏర్పాట్లు

పూర్తి స్థాయిలో పర్యవేక్షణ
పోలింగ్ స్టేషన్లకు తరలిన సిబ్బంది
సెక్టర్ అధికారులకు వారి పోలింగ్ సామాగ్రి, తరలింపు
ప్రక్రియ దిశ నిర్దేశాలు సూచనలు రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ రామగుండం









**జ్యోతి నగర్ నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం లో ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు నియమించిన పోలింగ్ సిబ్బంది ఎన్ టి పి సి లోని రిటర్నింగ్ ఆఫీస్ కార్యాలయం నుంచి గురువారం బయలుదేరి వెళ్లారు. దాదాపు 40 వాహనాల్లో 24 రూట్ లో బయలుదేరి వెళ్లారు. దాదాపు 3,000 మంది స్టాఫ్ ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నారు. రామగుండం నియోజకవర్గం లో 259 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి. మొత్తం ఓటర్లు రెండు లక్షల 21 వేల పంతొమ్మిది మంది ఉన్నారు. వారిలో 1లక్ష 11,200మంది మంది పురుషులు, ఒక లక్ష 9 వెల 794 మంది మహిళలు ఉన్నారు. 25 మంది ఇతరులు ఉన్నారు. 23–రామగుండం నియోజకవర్గ పరిధిలో లిరిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలోలి సెక్టర్ అధికారులకు వారి వారి కేటాయించిన ఈవీఎం పరికరాలను సరిచూసుకొని వారి పోలింగ్ కేంద్రాలకు తరలించుట పలు సూచనలు.రిటర్నింగ్ అధికారి అరుణశ్రీలి మాట్లాడుతూగుర్తింపు పొందిన వాహనాలలో, కేటాయించబడిన భద్రత బలగాల తో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి తరలించే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల యందు మౌలిక వసతులు త్రాగునీరు,దివ్యంగుల సౌకర్యార్థం వీల్ చైర్, రాంప్, విద్యుత్, నీటి సౌకర్యం, వెబ్ కాస్టింగ్, తదితర ముఖ్యమైన అంశాలపై వివరణ సూచనలు చేశారు.పిఓ, ఏపిఓ, ఓపిఓలను విధులను వివరిస్తూ పూర్తి బాధ్యతగా సజావుగా పోలింగ్ ముగించాలని చేశారు.ఈవీఎం పరికరాల నందు సాంకేతిక లోపాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు పోలింగ్ కేంద్ర పరిసరాల్లో తలెత్తినచో తక్షణమే సంబంధిత సెక్టర్ అధికారులకు, భద్రత బలగాలకు సమాచారం అందించాలని తెలిపారు.ఈసీఐఎల్ ఇంజనీర్లు, మాస్టర్ ట్రైనర్స్ సమక్షంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ నందు టేబుల్ ఇన్చార్జిలచే ఈవీఎం పరికరాలు, పోలింగ్ సామాగ్రిని అప్పగిస్తూ వాటిని అమర్చుటకు సరి చూసుకునుటాకు తగిన సూచనలను జాగ్రత్తగా వివరించారు.నవంబర్ 30న ఉదయం పోలింగ్ కేంద్రాలలో మాకు పోలింగ్ సమర్ధవంతంగా నిర్వహించి, పోలింగ్ ఏజెంట్లచే సమన్వయంతో నడుచుకుంటూ, ఓటర్ల యొక్క సందేహాల పై స్పష్టత ఇస్తూ, పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ పోలింగ్ సజావుగా ముగిసేలా, అనంతరం ఈవిఎమ్ పరికరాలను పకడ్బందీగా కౌంటింగ్ కేంద్రాలకు తరలించుటకు గుర్తింపు పొందిన వాహనాల్లో ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలని ఉద్దేశం చేశారు.పోలింగ్ కేంద్రాల యందు సాయంత్రం 5 గంటలకి కాంపౌండ్ గేట్ మూసివేయాలని, 5 గంటల లోపు క్యూ పద్ధతులను ఓటర్లను పూర్తి చివరి ఓటు నమోదు వరకు అనుమతించాలని నిబంధనలను వివరించారు.అదేవిధంగా రామగుండం రిటర్నింగ్ కార్యాలయం నందు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూములు, ఇవి ఏం పరికరాలను తరలించడం పర్యవేక్షించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో లిరామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, ఈవీఎం పరికరాల నోడల్ అధికారి రామ్మోహన్ రావు, శిక్షణ విభాగం నోడల్ అధికారి సంపత్ రావు, ఈసీఐఎల్ ఇంజనీర్లు, మాస్టర్ ట్రైనర్స్, ఏఆర్ఓ కుమారస్వామి, మీడియాని కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజిని, ఏసిపి తుల శ్రీనివాసరావు, సిఐలు ప్రమోద్ రావు, చంద్రశేఖర్ గౌడ్, వేణుగోపాల్, సెక్టర్ అధికారులు, పీవో, ఏపీవో, ఓపిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలి...!

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**









**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 29 (అక్షరం న్యూస్):**

తెలంగాణ అసెంబ్లీ –2023 ఈ రోజు జరుగు ఎన్నికల సందర్భంగా పటిష్ట నిర్వహణ కోసం సుమారుగా 1700 మందిపైగా సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే మనందరి లక్ష్యం అని అధికారులకు,సిబ్బందికి సూచించారు.
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల రోజు,ఎన్నికల తరువాత పోలీసుల నిర్వహించాల్సిన బందోబస్తు విధులపై ఎస్పీ పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ముఖ్యం ఎన్నికల వేళ రూట్ బందోబస్తు,పోలింగ్ స్టేషన్ బందోబస్తు, పెట్రోలింగ్ పార్టీ పోలీసులు నిర్వహించాల్సిన విధులను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.రూట్ బందోబస్తు ,పెట్రోలింగ్ పార్టీలు నుండి వారికి కేటాయించిన రూట్ లలో మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల రూట్ లలో ప్రత్యేక దృష్టి సారించాలని,ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ,ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత పై అధికారులకు తెలపాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలిపారు.అనంతరం వేములవాడ పట్టణంలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ కరుణాకర్ లతో కలసి ఎలాంటి సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు..ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచరి, సి.ఐ లు కరుణాకర్, కృష్ణకుమార్,కిరణ్ కుమార్, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

# హుస్నాబాద్‌లో గులాబీ ప్రభంజనం

హుస్నాబాద్ లో గులాబీ సునామీ
ఎటు చూసినా గులాబీ హవా!
అన్ని మండలాల్లోనూ గులాబీ గాలి!
ఖాయమైన సతీష్ కుమార్ గెలుపు





**హుస్నాబాద్/సిద్దిపేట,నవంబర్ 29(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ లో గులాబీ గాలి బలంగా వీస్తోంది. గులాబీ ధాటికి ప్రతిపక్షాలు కాకావికలమై పోతున్నాయి. దాదాపు గులాబీ గెలుపు ఖాయమైందనే సంకేతాలు బలంగా వస్తున్నాయి. మంగళవారం ఎన్నికల ప్రచారం ముగిసి.. గురువారం పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. హుస్నాబాద్ లో బీ ఆర్ ఎస్ అభ్యర్థిగా వొడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ నుండి పొన్నం ప్రభాకర్, బీజేపీ నుండి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బరిలో ఉన్నారు. సతీష్ కుమార్ రెండుసార్లు భారీ మెజారిటీతో విజయం సాధించి మూడోసారి విజయం దిశగా దూసుకుపోతున్నారు. ఒకవైపు గులాబీ బలం బలగంతో పాటు మరోవైపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ఇంకోవైపు మచ్చలేని వ్యక్తిత్వంతో.. ప్రచారాన్ని గ్రామగ్రామాన హోరెత్తించారు. వేరేపార్టీలు అందుకోలేని విధంగా ప్రచారం నిర్వహించారు. బీ ఆర్ ఎస్ పార్టీకి అన్ని మండలాలతో పాటు పట్టణంలో పట్టుంది. కానీ కాంగ్రెస్ పార్టీకి చాలా గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు లేకపోవడం మైనస్ గా మారింది. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని కాదని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ టికెట్ దక్కించుకున్నారు. ఇది ప్రవీణ్ రెడ్డి వర్గానికి మింగుడు పడడం లేదు. దీంతో వారు నామమాత్రంగా ప్రచారంలో పాల్గొన్నారే తప్ప పెద్దగా పట్టించుకోలేదు. సతీష్ కుమార్ అన్ని గ్రామాల్లో ప్రతిగ్రామంలో ప్రచారం పూర్తి చేయగా... పొన్నం నామమాత్ర ప్రచారానికే పరిమితమయ్యారు. పొన్నం నెలరోజుల కిందే హుస్నాబాద్ కు వచ్చారని ఆయనకు ఇక్కడి సమస్యలు తెలియవని, అవగాహన లేదని బీ ఆర్ ఎస్ విమర్శలు చేసింది. కరీంనగర్ లో మూడుసార్లు ఓటమి చెందిన పొన్నం అక్కడ పోటీ చేయకుండా ఇక్కడకు వచ్చారనే విమర్శలు ఎక్కుపెట్టింది. పదేళ్లుగా ఇక్కడ పార్టీని ఎవరు పట్టించుకోకపోవడం, ఉన్న కొద్దిమంది కార్యకర్తలు తలోవైపు వెళ్లడంతో.. మళ్ళీ ఇప్పటికప్పుడు పునర్నిర్మాణం చేసుకోవాల్సిన పరిస్థితి కాంగ్రెస్ కు ఏర్పడింది. స్థానికంగా ఉన్న కార్యకర్తలు పొన్నం కు పెద్దగా సహకరించలేదు. ఈ అంశాలు కాంగ్రెస్ కు ప్రతికూలకంగా మారింది. పొన్నం హుస్నాబాద్ లో బీ ఆర్ ఎస్ ను తక్కువ అంచనావేసి బోల్తా పడ్డారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. మరోవైపు హుస్నాబాద్ నుండి బీజేపీ అభ్యర్థిగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కూడా దీటుగా ప్రచారం నిర్వహించారు. బొమ్మ చీల్చే ఓట్లు పొన్నం కు నష్టం కలిగించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బొమ్మ తన ప్రచారంలో పొన్నం ను టార్గెట్ చేసారు. ఏదిఏమైనా అన్ని పార్టీ బలం, బలగం, సంక్షేమ పథకాల లబ్ధిదారులు, గడచినా పదేళ్లలో జరిగిన అభివృద్ధి ఎమ్మెల్యే మచ్చలేని వ్యక్తిత్వం తదితర అంశాలు గులాబీ పార్టీకి మరోసారి కలసివచ్చే అంశంగా భావిస్తున్నారు. కాగా కాంగ్రెస్ అనుకున్న విధంగా పోటీ ఇవ్వలేకపోయిందనే.. భావన ఆ పార్టీ కార్యకర్తల్లోనే వ్యక్తమవుతోంది.

## ఓటు అనివార్యం



నవ సమాజ నిర్మాణానికి
ఓటు వేయడంమే అనివార్యం

ఊసరవెల్లుల రంగు వదిలించలన్నా
గోడమీది పిల్లుల మీసాలు కత్తిరించాలన్నా
ఓటు వేయడమే అనివార్యం

స్వార్థ రాజకీయాలను బొంద పెట్టాలన్న
ద్రోహ చింతనకు సమాధి కట్టాలన్నా
ఓటు వేయడమే అనివార్యం

పేదరిక భూతాన్ని బంధించాలన్న
బంగారు కలలు పండాలన్నా
ఓటు వేయడమే అనివార్యం

భవిష్యత్తు బాగుపడాలన్న
మన జీవితాలు మారాలన్నా
ఓటు వేయడమే అనివార్యం

ఉచితాల తాకట్టుకు కట్ట వేయాలన్న
కుల మతాలను పోగను ఆపాలన్నా
ఓటు వేయడమే అనివార్యం

మన స్వార్థంన్ని సంతోష పెట్టడానికి
మరో స్వార్థానికి అమ్ముడు పోవద్దు
ఒక్కపూట మత్తు కై ఐదేళ్లు చిత్తు కావద్దు

ఓటు హక్కును వాడుకుందాం
భవిష్యత్తుకు వెలుగు నింపుకుందాం

. కిషన్, జి.హెచ్.ఎం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల శివరాంప

## నాఓటును అమ్మను – కొనే శక్తి కూడా ఎవరికీ లేదు

**– న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి ప్రతిజ్ఞ**

జ్యోతి నగర్, నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : తన ఓటును అమ్మను అని ఎలాంటి ప్రలోబాలకి లొంగను అని అలాగే తన ఓటును కొనే శక్తి కూడా ఎవరికీ లేదు అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి ప్రకటించారు. మరియు తను కూడా ఎవరిని ఓటును తాకట్టు పెట్టమని ప్రోత్సహించను అని అన్నారు. ఈ మేరకు ప్రతిజ్ఞ చేశారు. జనగామ తిరుపతి అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతను చూపుతానని, దేశ సార్వభౌమా ధికారాన్ని, సమగ్రతను కాపాడడానికి, ఒక ఓటరుగా, నా కర్తవ్యమైన లి"ఓటు"లి ను శ్రద్దతో,అంతఃకరణ శుద్ధితో, భయంగాని, పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని లేకుండా, నోటుకు, మద్యానికి, కులానికి, మతానికి, సంక్షేమ పథకాల ఎరకు కూడా లొంగకుండా వివేచనా, విచక్షణా జ్ఞానంతో రాజ్యాంగం నాకు కల్పించిన అత్యద్భుతమైన అవకాశం అయినటువంటి ఓటు హక్కును



వినియోగించుకుంటానని మన భారత రాజ్యాంగం మీద త్రికరణ శుద్ధిగా ప్రమాణం చేస్తున్నాను అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి వెల్లడించారు. అలాగే ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అని కోరారు.

# ముగ్గురు పోలీసుల సస్పెన్షన్

## డీసీపీ, ఏసీపీ, సీఐలపై వేటు

## అచ్చంపేట ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు టీచర్ల తొలగింపు

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
ఎన్నికల నిబంధనలు ఉల్లఘించిన హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం వెంకటేశ్వర్లు, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, ముషీరాబాద్ సీఐ జహంగీర్ సస్పెండ్ అయ్యారు. ఎన్నికల్లో కుట్రపూరితంగా వ్యవహరించారని, వీరిని విధుల్లోంచి తొలగించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య బుధవారం రాష్ట్ర నోడల్ పోలీస్ అబ్జర్వర్‌కు లేఖ రాశారు. వివరాల్లోకెళితే.. ముషీరాబాద్ నియోజకవర్గంలోని సంతోష్ ఎలైట్ అపార్టుమెంట్‌ను స్థానిక ఎస్సై సంతోష్ సందర్శించిన సమయంలో ఫోక్స్‌వాగన్ కారు (ఏపీ 28 సీహెచ్ 6759) కనిపించింది. అక్కడ కొందరు వ్యక్తుల నుంచి రూ.500 నోట్ల కట్టలు, రెండు సెల్‌ఫోన్లు, ఒక చెక్‌బుక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆ తర్వాత ఎస్సై ఫ్లయింగ్ స్కాడ్ బృందాన్ని అక్కడికి పిలిపించారు. ఆ అపార్టుమెంట్‌లోనే స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ కుమారుడు ముఠా జయసింహా నివసిస్తున్నారు. స్థానిక ఎస్‌హెచ్‌వో 102 సీఆర్‌పీసీ కింద కేసు నమోదు చేశారు. దీనికి 171(బీ), 171(ఈ), 188 ఐసీసీని వర్తింపజేయాలి. కానీ అలా జరగలేదని, నిందితులను రక్షించేందుకు ప్రయత్నం జరిగిందని సీపీ పేర్కొన్నారు. ఈ విషయంపై ముషీరాబాద్ పీఎస్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడగా 15 నిమిషాల వ్యవధిలోనే ముఠా గోపాల్ స్నేహితుడు సంతోష్, అతని సోదరుడు సుధాకర్‌ను అరెస్ట్ చేశారు.

ఈ ఘటనలో ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్, చిక్కడపల్లి ఏసీపీ , సెంట్రల్ జోన్ డీసీపీ ఉద్దేశపూర్వకంగానే అసలు నిందితులను వదిలేశారని, కుట్రపూరితంగా వ్యవహారించారని సీపీ వెల్లడిస్తూ, వీరి సస్పెన్షన్‌కు లేఖ రాశారు. సీఎస్ ఆదేశాలు, నోడల్ అధికారి సూచనలతో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ డీజీపీ




అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, సెంట్రల్ జోన్ డీసీడీగా ఏ శ్రీనివాస్, చిక్కడపల్లి ఏసీపీగా మదన్‌మోహన్, ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా వెంకట్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

ప్రచారంలో పాల్గొన్న టీచర్ల సస్పెన్షన్
ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు టీచర్లు బుధవారం సస్పెండ్ అయ్యారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఇద్దరు టీచర్లను విధుల నుంచి తొలగించారు. కొల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సూల్ అసిస్టెంట్ కే రామ్‌జీ, ఉప్పునుంతల మండలం పులియానాయక్ తండా ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ కే రాజుపై చర్యలు తీసుకుంటూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కట్టలు తెంచిన కాంగ్రెస్

**ఎన్నికల్లో అడ్డగోలుగా ధన ప్రవాహం**
**అనుములలో కారులో తరలిస్తుండగా రూ.4.95 లక్షలు పట్టివేత**
**మదారిగూడెంలో ఓటర్లకు పంచేందుకు వెళ్తుండగా సీజ్**
**అనుముల మండలం మదారిగూడెం కాంగ్రెస్ నాయకుడు పోశం శ్రీనివాస్‌గౌడ్ వద్ద పట్టుకున్న నగదు**




**హాలియా, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
నాగార్జునసాగర్ నియోజకవ ర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు మద్యం, డబ్బును విచ్చల విడిగా పంపిణీ చేస్తున్నారు. అనుముల మండలం మదా రిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి కా రులో బుధవారం 4,95,000 రూపాయలను పోలీసులు పట్టుకున్నారు.
అనుముల మండలం మదారిగూడెంలో ఓటర్లను ప్రభావితం చేసేం దుకు కాంగ్రెస్ పార్టీ నాయకు డు పోశం శ్రీనివాస్‌గౌడ్ బుధవారం రాత్రి తన షిఫ్ట్ కారులో డబ్బు తరలిస్తుండగా హాలియా ఎస్ఐ శోభన్‌బాబు పట్టుకున్నారు. కారుతోపాటు డబ్బును సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**
**నేడు 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్**
**నియోజకవర్గంలో 307 పోలింగ్ స్టేషన్లు**
**12 సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు**

**చండూరు, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
నేడు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ దామోదర్ రావు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. స్థానిక డాన్‌బోస్కో కళాశాల ప్రాంగణంలో సిబందికి ఎన్నికల సామగ్రిని బుధవారం పంపిణీచేశారు. పటిష్ట బందోబస్తు మధ్య ప్రోసిడింగ్ అధికారులకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను పోలింగ్ స్టేషన్ల వారీగా అందింజేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో చండూరు 41, నాంపల్లి 46, మునుగోడు 44, మర్రిగూడ 33, గట్టుప్పల్ 17, నారాయణపురం 54, చౌటుప్పల్ 72 మొత్తం 307 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 2,52,648 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 30 మంది సెక్టోరియల్ అధికారులు, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక ప్రోసిడింగ్ అధికారితో పాటు ముగ్గురు ఎన్నికల అధికాలతో పాటు ఇద్దరు పోలీసులు విధులు నిర్వహించనున్నారు, సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 112 పోలింగ్ స్టేషన్లలో మరో ఇద్దరు అదనపు పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గాన్ని 30 రూట్లుగా విభజించి ఒకొరూటుకు 2 సెక్టార్ అధికారులను నియమించామన్నారు . ఎన్నికల్లో 307 మంది పోలింగ్ అధికారులు, 307 మంది అదనపు పోలింగ్ అధికారులు, 614 మంది ఓపీఓలు వీరితోపాటు 71 మంది అధికారులు సూక్ష్మ పరిశీలకులుగా విధులు నిర్వహించనున్నారు. 55 సమస్యాత్మక కేంద్రాలలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా 1000 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నారు. వీరితోపాటు 700 మంది పారామిలటరీ పోలీసులు విధులు నిర్వహించనున్నారు. 2 డీఎస్పీలు,6 మంది సీఐ లు 10 మంది, ఎస్ఐ లు శాంతిభద్రతలు పర్యవేక్షనున్నట్లు వారు తెలిపారు.

నాంపల్లిలో




నాంపల్లి :మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 32 గ్రామ పంచాయతీల గాను 46 పోలింగ్ బూతులు ఉన్నాయి. ఇందులో 7 సమస్యాత్మక పోలింగ్ బూతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పోలింగ్ నిర్వహణ కోసం 184 మందిని అధికారులను ఏర్పాటు చేసినట్లు ఆర్ఐ దయాకర్ రెడ్డి తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వీల్స్ చైర్లను అందుబాటులో ఉంచినట్లు పేరొన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా లోకల్ పోలీస్ సిబ్బంది కాకుండా 81 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు లచ్చిరెడ్డి తెలిపారు.
పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
మునుగోడు : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏ ర్పాట్లు పూర్తి చేసింది. చండూరులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ గురువారం ఉదయం 7 నుంచి సాయ ంత్రం 6గంటల వరకు జరగనుంది.ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ నుంచి చల్ల మల కృష్ణారెడ్డి బరిలో నిలిచారు.మండలంలో 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓట ర్లు 38,921 పురుషులు19,21 మహిళలు19,399 మంది తమ ఓటు హక్కును వినియోగి చుకొనున్నారు.11సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.ఈ కెమెరాలన్నింటినీ నల్లగొండ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు

## పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు

**విధుల్లో 3,500 మందికి పైగా పోలీస్ సిబ్బంది**
**ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సూర్యాపేట, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. మొత్తం 3,500 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో నిబంధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.
జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉన్నందున బయట ఎక్కడా కూడా గుంపులు గుంపులుగా చేరవద్దని సూచించారు. మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరు కాని వారు గ్రామాలు, వార్డుల్లో ఉండకూడదన్నారు. వెంట పోల్ చిట్టి, గుర్తింపు కార్డు తెచ్చుకోవాలన్నారు. ఓటు వేశాక ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోవాలని, అసత్యాలు ప్రచారం చేయవద్దని, పార్టీ జెండాలు, ప్లకార్డ్స్ వెంట తీసుకురావద్దన్నారు. ఇతరులను కించపరిచేలా, రెచ్చగొట్టేలా ప్రవర్తించవద్దని సూచించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద ఆర్మ్‌డ్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగభూషణం, ఆర్ఐ నారాయణరాజు, భద్రతా సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది ఉన్నారు.

## బీఆర్ఎస్‌కే కాపు, తెలగ, ఒంటరి, బలిజల మద్దతు

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
గురువారం జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు కాపు, బలిజ, తెలగ, ఒంటరి సామాజికవర్గం మద్దతును ప్రకటించింది. తమ సామాజికవర్గం అభ్యున్నతికి కృషి చేసిన బీఆర్ఎస్ సర్కారును యాది పెట్టుకుంటామని, సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి సహకరిస్తామని ఆయా సంఘాల నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకాలంలోనూ కాపులు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటే నడిచారు. 2018 అసెంబ్లీ, జీహెచ్ఎంసీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాపులు బీఆర్ఎస్ పార్టీకే మద్దతుగా నిలిచారు.

ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు ఆయా సామాజికవర్గాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకున్నది. దక్షిణ భారత కాపు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఖానామెట్‌లో కోట్లాది రూపాయల విలువ చేసే 7 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. లోయర్ ట్యాంక్‌బండ్‌లో కాపు భవన్ నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేసింది. బీహెచ్ఈఎల్ సమీపంలో 2 వేల గజాల స్థలాన్ని కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కేటాయించింది. కుత్బుల్లాపూర్‌లో కళ్యాణ మండపానికి స్థలం, వనస్థలిపురంలో వంగవీటి రంగా విగ్రహం ఏర్పాటు వంటి హామీల నేపథ్యంలో కాపు, బలిజ, తెలగ, ఒంటరి సామాజికవర్గమంతా బీఆర్ఎస్ పార్టీకి సహకరించాలని సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పెద్ద సంఖ్యలో గల ఓటర్లంతా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.

## ఎన్నికల విధులకు 1,406 బస్సులు



**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
పోలింగ్ సామగ్రి, సిబ్బందిని కేంద్రాలకు తరలించేందుకు టీఎస్ఆర్టీసీ నుంచి 1,406 బస్సులను ఈసీ అద్దెకు తీసుకున్నది. బస్సులు బయలుదేరిన ప్రాంతం నుంచి తిరిగి వచ్చే వరకు బస్సు రూట్‌ను ఈ జీపీఎస్ ద్వారా ఎన్నికల అధికారులు పర్యవేక్షిస్తారు. ఎన్నికల కమిషన్ ఖరారు చేసిన ధరల ప్రకారం ఒక్కో బస్సుకు రోజుకు రూ.20 వేలు ఆర్టీసీకి అద్దె చెల్లిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ వాహనాలను కూడా ఈసీ వినియోగిస్తున్నది.

తెలంగాణ ఓటర్లకు వేతన సెలవు
తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. తెలంగాణలో ఓటు హక్కు ఉన్న ఏపీ ఉద్యోగులకు ఆర్జిత సెలవు మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటరు కార్డు చూపితే సెలవు వర్తిస్తుందని ఆదేశాల్లో పేర్కొన్నది.

## తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం

### హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు, రాష్ట్ర మంత్రి కేటీఆర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువకులు పాల్గొన్నారు.



## ఐటీ ఉద్యోగులూ ఓటేయండి

### టీటా అధ్యక్షుడు సందీప్ మఖ్తల



**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
ఐటీ ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని టీటా అధ్యక్షుడు సందీప్ మఖ్తల పిలుపునిచ్చారు. బుధవారం టీటా సంస్థ నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ రంగంలో ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగాలు చేస్తున్న వారు దాదాపు 22,68,500మందికి పైగా ఉన్నారని, వారంతా ఓటు హక్కును వినియోగించుకునేల కంపెనీలు ప్రోత్సహించాలని కోరారు.

## గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం.. భారీగా ఆస్తినష్టం

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
శంషాబాద్ ప్రాంతంలోని గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఓ థర్మకోల్ కంపెనీలో వెల్డింగ్ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కంపెనీ సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలోని రంగోలి ఈపీఎస్ థర్మకోల్ కంపెనీ లో కార్మికులు వెల్డింగ్ పనులు చేస్తుండగా షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడ్డాయి.
కంపెనీ యాజమన్యం అప్రమత్తం కావడంతో ఫ్యాక్టరీలో ఉన్న గ్యాస్ సిలిండర్లను హుటాహుటినా అక్కడి నుంచి తరలించడంతో భారీ ప్రమాదం తప్పింది. అప్పటికీ భారీగా అస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.



## కేసీఆర్ ఉన్నంత వరకూ రైతుబంధు

**రైతుబంధుకు భరోసా ఇచ్చిన సీఎం కేసీఆర్**
**రైతుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం**
**బీజేపీతో రేవంత్ కుమ్మక్కు రాజకీయం**
**'రైతుబంధు భరోసా పత్రం' విడుదల చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దాసోజు శ్రవణ్**

**హైదరాబాద్, నవంబర్ 29 (అక్షరం న్యూస్):**
తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ రైతుబంధు ఆగదనే విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని, ఈ మేరకు ఆయన 'రైతుబంధు భరోసా పత్రం' తన ద్వారా విడుదల చేయించారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్ చెప్పారు. మంగళవారం ఆయన తెలంగాణభవన్‌లో 'రైతుబంధు భరోసా పత్రం' విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కయిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతుల నోట్లో మన్ను కొడుతూ రైతుబంధును నిలిపివేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరైతుల జీవితాలతో కాంగ్రెస్ ఆటలాడుతున్నదని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారాయని విమర్శించారు. వ్యవసాయం దండగా అనే పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ అనే స్థాయికి సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని, అందుకు రైతులకు ఇచ్చిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఊతమిచ్చాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే పేద రైతులకు కేసీఆర్ అండగా ఉన్నారని చెప్పారు.



# తెలంగాణ వచ్చినంక రైతులకు కేసీఆర్ చేసింది ఇదే..

















తెలంగాణకు పచ్చని చీర కట్టించి..

2014 కంటే ముందు తెలంగాణ రైతులకు సాగు సవాళ్లతో కూడుకొన్న వ్యవహారం. వానకాలంలో వర్షాలు పడితేనే పంటలు సాగయ్యేవి. యాసంగిలో భూములన్నీ బీడుగానే ఉండేది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ప్రాజెక్టులను నిర్మించి సాగునీటి గోస తీర్చారు. ఫలితంగా 2014-15లో మొత్తం సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాలుగా ఉంటే, 2022-23నాటికి అది 2.08 కోట్ల ఎకరాలకు పెరిగింది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల మొత్తం ఆదాయం రెట్టింపైంది.

రైతుకు నిరంతర విద్యుత్తునిచ్చి

2014 కంటే ముందు ఎవుసానికి 4-6 గంటల కరెంటు ఇవ్వడమే గొప్ప. అదీ రాత్రిపూటే. అయితే, రైతాంగానికి ఎంతచేసినా తక్కువేననుకొన్న సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్తుకు శ్రీకారం చుట్టారు. దీని కోసం రూ. 39,321 కోట్లతో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేశారు. అలా 2018 జనవరి 1 నుంచి సాగుకు 24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. ఇప్పటివరకూ ఉచిత విద్యుత్తు కోసం సర్కారు రూ. 90 వేల కోట్లు ఖర్చు చేసింది.

పొలానికి అమృతధార పారించి..

తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ జలమాగాణం అయ్యింది. 2014కు ముందు గోదావరి నుంచి 90 టీఎంసీలను కూడా పూర్తిస్థాయిలో వాడుకోలేని దుస్థితి నుంచి నేడు గరిష్ఠంగా 400 టీఎంసీలకు పైగా వినియోగించుకొనే స్థాయికి చేరుకొన్నది. 2014లో వ్యవసాయానికి 62.48 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందే పరిస్థితులు ఉండగా, 2023నాటికి ఏకంగా 1.4 కోట్ల ఎకరాలకు సాగు నీటి వసతి అందుబాటులోకి వచ్చింది.

రైతుకు పెట్టుబడి సాయమందించి..

2014కు ముందు పంట పెట్టుబడి సాయం కోసం తెలంగాణ రైతన్న షావుకార్ల దగ్గర చెయ్యిచాచి అప్పులపాలయ్యేవాడు. పెట్టుబడి కోసం ఇలా ఏ రైతూ అవస్థలు పడకూడదన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ 2018లో రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టారు. రెండు సీజన్లకు కలిపి ఏటా ఎకరానికి రూ. 10 వేల చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బును ప్రభుత్వమే పెట్టుబడి సాయంగా జమచేస్తున్నది. ఇప్పటివరకూ 11 విడతల్లో 68 లక్షల మంది రైతులకు రూ. 72,817 కోట్లు జమయ్యాయి.

రాష్ట్రమంతా ఎరువుల నిల్వలుంచి..

తెలంగాణ ఏర్పడేనాటికి ఎరువుల కొరత భారీగా ఉండేది. కేసీఆర్ సీఎంగా పగ్గాలు చేపట్టిన వెంటనే ఈ సమస్యపై దృష్టిసారించారు. అలా 2014లో 25 లక్షల టన్నులుగా ఉన్న ఎరువుల పంపిణీ, 2022-23నాటికి 40 లక్షల టన్నులకు చేరింది. కేసీఆర్‌పాలనలో సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో ఎరువుల వినియోగమూ పెరిగింది. అయినప్పటికీ, కొరత ఉండకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకొన్నది. 2014 కంటే ముందు 1.5 లక్షల టన్నుల ఎరువులు మాత్రమే బఫర్ స్టాక్‌గా ఉండేవి. ఇప్పుడు ఆ స్టాక్ 5 లక్షల టన్నులకు పెరిగింది.

రైతు రుణాన్ని చుక్తాగా చెల్లించి..

రాష్ట్రంలోని ఏ రైతు నెత్తిన కూడా అప్పు ఉండకూడదన్న ఉద్దేశంతో అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీకి చర్యలు తీసుకొన్నది. 2014లో రూ. లక్షలోపు రుణం ఉన్న 35 లక్షల మంది రైతులకు చెందిన రూ. 16 వేల కోట్ల రుణాలను, 2018-23 మధ్య రూ. లక్షలోపు రుణం ఉన్న 23 లక్షల మంది రైతులకు చెందిన రూ. 20 వేల కోట్ల రుణాలను మాఫీ చేసింది. అలా మొత్తంగా రెండు విడుతల్లో కలిపి ఇప్పటివరకూ 58 లక్షల మంది రైతులకు చెందిన రూ. 36 వేల కోట్ల రుణాల మాఫీ జరిగింది.

ధరణితో యజమానికి ధైర్యమిచ్చి..

2014కు ముందు భూతగాదాలు, రిజిస్ట్రేషన్లలో అవినీతి పెచ్చరిల్లేది. దీంతో అన్నదాతల భూములకు రక్షణ కల్పించడానికి, వేగంగా, సులభంగా భూ లావాదేవీలు పూర్తికావడానికి రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 2020లో ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. 2023 మే నాటికి 2 కోట్ల ఎకరాల భూములు ధరణిలో రికార్డయ్యాయి. 19.4 లక్షలకు పైగా లావాదేవీలు పూర్తయ్యాయి. 66 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. ధరణి పోర్టల్ సాయంతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వేగంగా పూర్తయ్యి కేవలం పావుగంటలోనే పట్టా చేతికి వస్తున్నది.

తెలంగాణను అన్నపూర్ణగా మలిచి..

తినడానికి సరిపడా పంట పండితే చాలు అనుకొన్న తెలంగాణ.. ఇప్పుడు దేశానికి అన్నం పెట్టే స్థాయిలో ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తున్నది. ఒకప్పుడు ధాన్యం కొనుగోళ్లలో 14వ స్థానంలో ఉన్న రాష్ట్రం.. ఇప్పుడు దేశంలోనే అగ్రగామిగా మారింది. 2014లో రాష్ట్రంలో 68 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా ప్రస్తుతం ఇది 2.6 కోట్ల టన్నులకు చేరింది. దేశవ్యాప్తంగా చూస్తే రాష్ట్ర వాటా 14 శాతానికి చేరింది. 2014-15లో వరి సాగు రెండు సీజన్లలో కేవలం 34.98 లక్షల ఎకరాల్లో జరిగితే, 2022-23లో ఏకంగా 1.21 కోట్ల ఎకరాలకు పెరిగింది.

రైతు కుటుంబానికి ధీమాగా నిలిచి..

రైతన్న ఏదైనా కారణంతో మరణిస్తే, అతడి కుటుంబం వీధినపడే దుస్థితి గతంలో ఉండేది. దేశానికి బువ్వపెట్టే అన్నదాత కుటుంబానికి అలాంటి పరిస్థితి ఉండకూడదని సీఎం కేసీఆర్ భావించారు. అందుకే, 2018లో 'రైతు బీమా' పథకానికి శ్రీకారం చుట్టారు. కారణం ఏదైనా కావొచ్చు.. రైతు మరణిస్తే ఆ రైతు కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఈ స్కీం కింద పరిహారం అందజేస్తారు. ఇప్పటివరకూ 1,11,320 మంది రైతు కుటుంబాలకు రూ. 5,566 కోట్లను పరిహారంగా తెలంగాణ ప్రభుత్వం అందజేసింది.

# హైదరాబాద్ డెవలప్‌మెంట్ సూపర్..



## కేటీఆర్‌పై యూత్ ప్రశంసలు

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై హైదరాబాద్ యూత్ ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన అద్భుతమని, కేటీఆర్ ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కేటీఆర్ సారథ్యంలో ఏర్పడిన ఐటీ హబ్ అద్భుతం అని ప్రశంసించారు. ఐటీ కంపెనీలు భారీగా తరలిరావడంతో, డిగ్రీ అయిపోయి, స్కిల్స్ ఉంటే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని యూత్ పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి, ఐటీ కంపెనీలపై ముషీరాబాద్ నియోజకవర్గం యువకుల అభిప్రాయం ఇది.

ప్రధానంగా ఇవాళ హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇష్యూ లేదు. రోడ్లు బాగా అభివృద్ధి చేశారు. ఎంబీఏ కంప్లీట్ అయింది.. ఎంఎన్సీ కంపెనీలో పని చేస్తున్నాను.. ఐటీ సెక్టార్‌లో రిక్రూట్‌మెంట్ బాగుంది. విప్రో, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ వంటి కంపెనీల్లో జాబ్‌లు వస్తున్నాయి. ఐటీ హబ్ బాగుంది. డిగ్రీ, ఇంటర్ తర్వాత కూడా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. 24 గంటల కరెంట్‌తో ఉపాధి అవకాశాలు పెరిగాయి. వాటర్ సమస్య కూడా లేదు. గతంలో కరెంట్ సమస్య ఉండే.. సమస్య పరిష్కారం ఫోన్ చేస్తే గంటకు వచ్చేటోళ్లు. హైదరాబాద్‌ను మరింత ఇంప్రూవ్ చేయాలని కోరుకుంటున్నాం. ప్రెజెంట్ గుడ్, ఎక్సలెంట్. హైలెవల్‌కు తీసుకెళ్తే ఫాబ్యులస్. మొత్తంగా బీఆర్ఎస్ గవర్నమెంట్ బెటర్‌గా ఉంది.

కేటీఆర్ అభివృద్ధిపై ఆంధ్రాలో ప్రశంసలు..

టీఆర్ఎస్ ప్రభుత్వం చాలా బాగా పని చేసింది. కేటీఆర్ చాలా డెవలప్‌మెంట్ చేశారు హైదరాబాద్‌ను. కేటీఆర్ లాంటి లీడర్ మా దగ్గర ఎందుకు లేరని ఆంధ్రావాళ్లు అనుకుంటున్నారు. ఈ విషయాన్ని మా ఫ్రెండ్స్ చెప్పారు. తెలంగాణలో మేం ఎందుకు పుట్టలేదని అనుకుంటున్నారట. కేటీఆర్ వర్క్స్ బాగున్నాయని ప్రశంసిస్తున్నారు. తెలంగాణలో బాగా డెవలప్‌మెంట్ జరుగుతుంది.

కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు ఇస్తున్నారు. అంతకుముందు గవర్నమెంట్‌లో పెన్షన్లు వస్తయో, రావో తెలియని పరిస్థితి. ఇప్పుడు నెల నెల అన్ని అందుతున్నాయి. వేరే గవర్నమెంట్ వస్తే మళ్లీ చేంజ్ అవుతది. రైతులకు బీఆర్ఎస్ గవర్నమెంట్ అన్ని రకాలుగా అండగా ఉండి, ఆదుకుంటుందిఅని యూత్ పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రజల తక్షణ కర్తవ్యం ఇదే..

## ఓటు వేసే ముందు ఈ విషయాలు గుర్తు చేసుకోవాలి!

23 ఏండ్లుగా తెలంగాణనే తన శ్వాసగా, ధ్యాసగా మార్చుకున్న మహా నాయకుడు మన కేసీఆర్. ఉద్యమ సమయంలో తెలంగాణ ఎట్లా తేవాలనే మథనం. పోరాటాన్ని ఎట్లా బలోపేతం చేయాలనే తపన. కేంద్రమంత్రి స్థాయి పదవిని సైతం గడ్డిపోచ వలె వదిలేసి ప్రజల కోసం నిలబడ్డ త్యాగం.

తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో' అని ఆమరణ నిరాహార దీక్షకు దిగిన తెగువ. చివరికి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ఆరంభమయ్యేలా చేసిన పోరాట పటిమ. యాభై ఏండ్లుగా ఏ నాయకుడూ సాధించలేకపోయిన తెలంగాణను తన నాయకత్వంలో సాధించి ప్రజల హృదయాలు ఉప్పొంగిపోయేలా చేసిన మహోన్నత ఉద్యమకారుడు మన కేసీఆర్.

తెలంగాణ అవతరించిన తర్వాత ఈ రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా మార్చేందుకు జరుగుతున్న కుట్రలను ఎట్లా ఎదుర్కోవాలని మథనపడ్డడు. రాష్ట్రం వచ్చిన ఏడాదిలోనే ఎమ్మెల్యేలను కొని, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు తెలంగాణ వ్యతిరేక శక్తులు చేసిన ప్రయత్నంలో పాత్రధారి ఎవరో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు. ఆ ప్రయత్నంలో డబ్బు సంచులతో పట్టుబడ్డ వ్యక్తిని తలకెత్తుకునే స్థాయికి జాతీయపార్టీ అని చెప్పుకొనే కాంగ్రెస్ దిగజారింది. ఇది కాంగ్రెస్ దౌర్భాగ్యం. కాంగ్రెస్ వలలో పడితే ఆ దౌర్భాగ్యం ప్రజల జీవితాలకు పడుతది. తస్మాత్ జాగ్రత్త. తెలంగాణ ప్రజలకు కావాల్సింది సమర్థుడైన ముఖ్యమంత్రి కానీ, స్వార్థంతో కన్ను మిన్నూ గానని కమీనా నాయకులు కాదు. ఈ పదేండ్లలో కేసీఆర్ తెలంగాణలో పేదరికాన్ని ఎట్లా తగ్గించాలె, అందుకోసం సంపదను ఎట్లా పెంచాలె, పెంచిన సంపదను పేదలకు ఎట్లా పంచాలె అనే తాపత్రయపడ్డడు. పేదల సంక్షేమం కోసం తపస్సు చేసిండు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఒకరేమిటి విధి వంచితులైన నిస్సహాయులందరూ కేసీఆర్ అనే పచ్చని చెట్టు కింద పదిలంగా బతుకుతున్నరు. ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో భద్రంగా జీవిస్తున్నరు.

కాంగ్రెస్ పాలనలో కూలిన వ్యవసాయాన్ని తిరిగి ఎట్లా నిలబెట్టాలె, ఆత్మహత్యలకు ఒడిగడుతున్న రైతన్నల జీవితాలను ఎట్లా గడ్డకు పడగొట్టాలెనని ఎన్ని నిద్ర లేని రాత్రులు గడిపిండు కేసీఆర్! రాలిపోతున్న రైతన్నలను చూసి ఎంత దుఃఖం ఎల్లబోసిండు! రైతన్న సంక్షేమం కోసం ప్రపంచమే మెచ్చిన పథకాలను తయారుచేసి తెలంగాణ సేద్యాన్ని సిరులు కురిపించేలా చేసిండు. ప్రతి పొలానికీ 24 గంటల ఉచిత విద్యుత్తు ఇచ్చి, ప్రతి చెరువునూ నిండు కుండగా చేసి, తెలంగాణను భారతదేశ ధాన్యాగారంగా మలిచిండు. రైతన్న మెచ్చిన రాజ్యాన్ని తెచ్చిండు. అత్యంత తక్కువ వ్యవధిలో ప్రాజెక్టులు కట్టుకున్నం, ఇబ్బడి ముబ్బడిగా సాగును పెంచుకున్నం. దీనివెనుక కేసీఆర్ అనుక్షణం చేసిన మేధో మథనం ఉన్నది. పటిష్ఠమైన ప్రణాళికా రచన ఉంది. నిరంతర పర్యవేక్షణ ఉన్నది. అన్ని శాఖలనూ సమన్వయం చేసిన పరిపాలనా పటిమ ఉంది. అన్నింటికీ మించి తెలంగాణ రైతన్నల మీద గుండెల నిండా ప్రేమ ఉన్నది.

ఏ రాష్ట్రం ఇచ్చింది రైతులకు 72 వేల కోట్ల రూపాయలు? రైతు ఏ కారణం చేత మరణించినా పది రోజులు తిరగకముందే 5 లక్షల రూపాయలు ఆయన కుటుంబానికి ఇచ్చి ఏ ముఖ్యమంత్రి ఆదుకున్నడు? ఒక్క కేసీఆర్ తప్ప! దుక్కి దున్నినప్పటి నుంచి పంట అమ్మేదాక అడుగడుగునా రైతుకు రక్షణై నిలిచిండు. పండిన పంటనంతా కొనే రాష్ట్రం తెలంగాణ తప్ప ఇంకోటి ఉన్నదా. ఎన్నేండ్లకు రైతన్నల ముఖాల మీద చిరునవ్వులు చూస్తున్నం. ఈ పదేండ్ల కాలంలోనే కదా రైతు జేబులల్ల నగదు కళకళలాడుతున్నది. ఎరువులడిగితే లాఠీతో కొట్టిన పార్టీ, కరెంట్ అడిగితే కాల్చిచంపిన పార్టీ, ఇప్పుడు కూడా సిగ్గు లేకుండా రైతుకు మూడు గంటల కరెంట్ చాలు అంటున్న పార్టీ, కౌలు రైతుకు అసలు రైతుకు పంచాయితీ పెడుతున్న పార్టీ.

నిన్నటికి నిన్న రైతు బంధు పైసలు ఖాతాల పడే మోపుకు ఈ నల్లమొకపు కాంగ్రెస్ నడిమిట్లకొచ్చి నోటికాడి బుక్క ఎత్తగొట్టె. రైతుబంధు ఆపితే ఏమొచ్చింది కాంగ్రెస్‌కు? ఓట్ల కోసం పంట పెట్టుబడి సాయం అందకుండా చేయల్నా? బీఆర్ఎస్ చేసే మంచిని అడ్డుకొని లాభం పొందాలనే కాంగ్రెస్ వికృత వ్యవహారాన్ని తెలంగాణ ప్రజలు పసిగట్టకపోతే ప్రమాదం. మోస పోతే గోస పడుతం. పదేండ్ల కేసీఆర్ కష్టం బూడిదల పోసిన పన్నీరవుతుంది. వేరే గ్యారెంటీలు ఏమో గానీ, కాంగ్రెస్ వస్తే కరెంట్



కాటగలుస్డు గ్యారెంటీ. ఇప్పుడు రైతులు ఇంట్ల పండుకున్నా పొలం పారుతున్నది. పొరపాటున కాంగ్రెస్సే గనుక వస్తే మళ్లా ఎన్కటి కథనే.

కొత్తగా పెండ్లి చేసుకున్న పిల్లగాడు కూడా పొలం కాడ పండుకోవాలె, కరెంట్ షాకులు కొట్టి రైతులు చచ్చిపోవాలె. కరెంటు ఖర్చు కారణం చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చాలనే నీచమైన కుట్ర కాంగ్రెస్ కడుపులో ఉన్నది. అదే జరిగితే మళ్లా ఎస్సారెస్పీ కాల్వలల్ల తుప్పలు, తుమ్మలు మొలుస్తయి. మానేరు నుంచి సూర్యాపేట దాకా మళ్లా పొలాలు పడావు పడుతయి. ఆర్థికంగా దివాలా తీసినమని చెప్పి పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయరు. అప్పుడు మహబూబ్‌నగర్ నుంచి తాండూరు దాకా కృష్ణా నీళ్లను తేవాలనే కేసీఆర్ కలను కాంగ్రెస్ అడ్డుకుంటది.

కాంగ్రెస్ నాయకుల అవినీతి దాహం వల్ల పండుగైన వ్యవసాయం మళ్లా దండుగైతది. కోరికోరి కొరివితోని తల గోక్కుంటమా! పాపకారి కాంగ్రెస్‌కు ప్రభుత్వం అప్పజెప్పుతమా! జన్మల చేయొద్దు ఆ పని.

కేసీఆర్ స్థాపించిన రైతు రాజ్యాన్ని కాపాడుకుంటే రాబోయే రోజుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తయి. రైతులే చిన్నతరహా పరిశ్రమలకు ఓనర్లు అవుతరు. పంట అమ్మిన పైసలే కాదు, దాని నుంచి తయారయ్యే ఉత్పత్తుల ద్వారా కూడా రైతులకు ఆదాయం వస్తుంది. ప్రతి మండలానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ పెట్టుకుంటం. గ్రామీణ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి కల్పించుకుంటం. కాంగ్రెస్ నిరుద్యోగ యువతను భ్రమల్లోకి నెట్టి తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్నది. నిజానికి బీఆర్ఎస్ ఇచ్చినన్ని ఉద్యోగాలు దేశంలో ఇంకే రాష్ట్రం ఇయ్యలేదు. ఇది కాంగ్రెస్ నాయకులకు నేను చేస్తున్న ఓపెన్ ఛాలెంజ్. దమ్ముంటే నిరూపించాలి. తప్పుడు ప్రచారం చేసి యువతను తప్పుదోవ పట్టించాలని చూస్తున్న మీ కుళ్లు కుతంత్రాలు బద్దలుగాక తప్పదు. ప్రజలు మిమ్మల్ని చీకొట్టి తరిమి కొడుతరు జాగ్రత్త. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ మహిళలకు అప్పటిదాక ఉన్న తిప్పలన్నీ పోయినయి. కాంగ్రెస్ పాలనలో పబ్లిక్ నల్లాల దగ్గర పంచాయితీ పెట్టుకొని బిందెడు నీళ్లు పట్టుకోవాల్సిన పరిస్థితులున్న మాట నిజం కాదా. వ్యవసాయ బావుల దగ్గరికి నడిచిపోయి బిందె మీద బిందె పెట్టుకొని మోసుకొని తెచ్చుకున్న మాట నిజం కాదా. ట్యాంకర్లు లేకుండా ఒక్క ఎండకాలం అన్నా గడిచిందా. ఇవాళ ఆ తిప్పలన్నీ మాయమైపోయినయి. నడింట్లకు నల్లాల ద్వారా తియ్యటి నీళ్లు వస్తున్నయి. నీళ్ల గురించిన రంధి ఇప్పుడు ఏ ఆడకూతురుకు లేదు. కాంగ్రెస్ పాలనలో గర్భిణులను దవాఖానలకు తీసుకుపోదామంటే అంబులెన్సులు దిక్కుండెనా. ఎడ్ల బండి మీదనో ట్రాక్టర్ మీదనో తీసుకుపోయేటోళ్లు కదా. అది ఆ ఆడబిడ్డకు ఎంత అవస్థ. పడుకుంటాలేసుకుంటూపోతే దవాఖానల్లో డాక్టర్లు ఉండకపోదురు. నర్సులు ఉండకపోదురు. బెడ్స్ ఉండకపోవు.

ఇవాళ కన్నతండ్రి వంటి కేసీఆర్ పాలనలో అమ్మ ఒడి వాహనాలు వచ్చి పదిలంగా దవాఖానకు చేర్చుతున్నయి. దవాఖానలన్నీ చక్కటి సౌలతులతో మంచి సేవలందిస్తున్నయి. డాక్టర్లకు కొరత లేదు. సురక్షితంగా సహజ పద్ధతిలో ప్రసవం చేసి పన్నెండు వేలో, పదమూడు వేలో చేతికిచ్చి కేసీఆర్ కిట్టు ద్వారా 16 వస్తువులు ఇచ్చి ఆటో కిరాయి ఖర్చు కూడా లేకుండా మళ్లా అమ్మ ఒడి వాహనంలోనే ఇంటికి చేరుస్తున్నరు. ఎక్కడి నుంచి ఎక్కడికి పోయింది తెలంగాణ వైద్య వ్యవస్థ.

కాంగ్రెస్ పాలనలో ఉన్నవి ఐదే ఐదు మెడికల్ కాలేజీలు. ఇవాళ జిల్లాకో మెడికల్ కాలేజీ వచ్చింది. వాటికి అనుబంధంగా పెద్దాసుపత్రులు వచ్చాయి. ఇంత పెద్ద విషయాన్ని కనుమరుగు చేయాలన్నది కాంగ్రెస్ కుట్ర. ఏడాదికి పదివేల మంది డాక్టర్లు తయారయ్యే స్థాయికి తెలంగాణను తీసుకుపోయినం అంటే అది ఎంత పెద్ద ముచ్చట. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ ఘనత సాధించలేదు. ఒకప్పుడు తెలంగాణలో మూడే మూడు డయాలసిస్ సెంటర్లు ఉండే. నేడు 103 డయాలసిస్ సెంటర్లున్నయి. వైద్యరంగం విస్తృతమైంది. బలోపేతమైంది. ప్రతి నియోజకవర్గానికి వంద పడకల దవాఖాన వచ్చింది. ఇంకొక్క రెండు మూడేండ్లల్ల వైద్య వ్యవస్థ పూర్తిగా స్థిరపడుతది. ఎవరికి ఎంత పెద్ద జబ్బు వచ్చినా ఉచితంగా వైద్యం మందులు దొరుకుతాయి. ఈ సమయంలో కొంచెం అటూ ఇటూ అయినా మళ్లా పాత కథనే వస్తది. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని మళ్లా పాత పాటలే పాడుకోవాలె.' దుర్మార్గపు కాంగ్రెస్ వచ్చుడెందుకు? మనం దురవస్థల పాలుకావడం ఎందుకు? కంటి వెలుగైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలాగా కాపాడుకుందాం.

'తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది' అనే స్థాయికి సంక్షేమాన్ని, ప్రగతిని తీసుకపోయినం. ప్రజల తలసరి ఆదాయం, కొనుగోలు శక్తిని పెంచినం. నేడు తెలంగాణలో కరువులు లేవు, ఆకలి చావులు లేవు, ఏ కుటుంబమూ, ఏ ఒక్కరోజు పస్తులుండాల్సిన దయనీయ పరిస్థితి లేదు. పరిశుభ్రత, పచ్చదనం ఉట్టిపడే విధంగా ఆదర్శ గ్రామాలను రూపుదిద్దినం. పట్టణాల్లో చక్కని మౌలిక వసతులు ఏర్పాటు చేసినం. సకల హంగులతో జిల్లా_కేంద్రాలను తీర్చిదిద్దినం. కళ్లు చెదిరిపోయే అభివృద్ధితో హైదరాబాద్ విశ్వనగరంగా రూపాంతరం చెందింది. విశ్వనగరంగా హైదరాబాద్ అభివృద్ధి ఫలితాలు గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణకు దక్కుతున్నాయి. ప్రతిపక్షాలు కాళ్లల్ల కట్టెలు పెడుతున్నా, కేంద్రం సహకరించకున్నా ఇంత గొప్ప ఫలితాలు సాధించినం.

కేసీఆర్ మనసులో తెలంగాణ గురించి ఎన్నో కలలు, మరెన్నో భవిష్యత్తు ప్రణాళికలున్నయి. కేరళ రాష్ట్రం వలె తెలంగాణలో కూడా నూరు శాతం అక్షరాస్యత సాధించాలె. క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించే ప్రక్రియ మరింత బలోపేతం కావాలె. క్వాలిటీ మ్యాన్ పవర్, క్వాలిటీ ప్రొడక్షన్, ఎఫిషియంట్ సప్లయి చైన్ మెకానిజం తయారు చేసుకోవాలన్నది కేసీఆర్ భవిష్యత్తు సంకల్పం. తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను మెండుగా పెంచుకొని పేదరికాన్ని తగ్గించుకోవాలె. ఆదివాసీ, దళితుల నుంచి అగ్రవర్ణాల దాకా ఏ వర్గంలోనూ పేదరికం లేని తెలంగాణను ఆవిష్కరించుకోవాలె.

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, ఇంకా కొన్ని తెగని పంచాయితీలున్నయి. ఈ పంచాయితీలను నెగ్గుకు రాగలిగిన నేత కేసీఆర్ మాత్రమే. ఎవరికీ ఏ అవకాశం ఇయ్యొద్దని శాంతిభద్రతలను జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నం. పంచాయితీలు పూర్తిగా తొలగిపోయేంత వరకు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రులను దించడానికి హైదరాబాదులో మతకల్లోలాలు రేపిన చరిత్ర కాంగ్రెస్‌ది. సకల మతాలను సమాదరిస్తూ, కేసీఆర్ గంగా జమునా తహజీబ్‌ను పరిరక్షిస్తున్నరు. ఎటువంటి అల్లర్లు, అలజడులు లేకుండా సుస్థిర పాలన, సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుంది. జాతీయపార్టీల రూపంలో వచ్చే ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల పెత్తనం మన తెలంగాణ నెత్తిన ఎందుకు రుద్దుకోవాలి. తెలంగాణ స్వాభిమానాన్ని, స్వావలంబనను కాపాడుకోవాలంటే, బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలి.

ఓటుకు నోటు కేసులో డబ్బుతో పట్టుబడ్డ పీసీసీ అధ్యక్షుడికి తెలంగాణ అంటే ఇసుమంతైనా ప్రేమ లేదు. అతను విలువలు లేని తనానికి బ్రాండ్ అంబాసిడర్. అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ అతను తెలంగాణ ద్రోహే అనే విషయం దాచేసినా దాగని సత్యం. రాజకీయ స్వార్థమే తప్ప తెలంగాణ పట్ల నిబద్ధత లేని వ్యక్తిని నెత్తిన మోస్తున్న కాంగ్రెస్ దౌర్భాగ్యానికి చింతించడం తప్ప మరేం చేయలేం.

ఆ దిగజారుడు కాంగ్రెస్‌ను ఓడగొట్టడమే తెలంగాణ ప్రజల తక్షణ కర్తవ్యం. బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ భద్రంగా ఉంటది, భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటది. కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష. 'దీక్షా దివస్' స్ఫూర్తితో⁄⁄⁄

# ఆ గాలానికి చిక్కుదామా.. తెలంగాణను గెలిపించుకుందామా?



సొంతంగా తెలంగాణ వొక రాష్ట్రమైతే అందరొలిగె మందిల కలిసి తమ బతుకులను బాగుచేసుకోవచ్చని తెలంగాణ బిడ్డలు ఆరు దశాబ్దాల పాటు ఆశపడ్డరు. ఆశను సావనీయకుంట అలుపులేని పోరాటాలను నడిపించిన్రు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక ఆకాంక్షను సాకారం చేసుకునేందుకు తరాలకు తరాలే, జీవితాలకు జీవితాలే త్యాగాలు చేయవలసి వచ్చింది. రాచరిక పాలననుంచి ప్రజాస్వామిక పాలన దిశగా పయనిస్తున్న దేశ స్వాతంత్ర్య తొలిదశలోనే స్వయం పాలనను చేపట్టవలసిన తెలంగాణకు 66 ఏండ్ల తర్వాత కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రమయ్యే అవకాశం వచ్చింది.

తెలంగాణ ఎందుకు రాదో చూస్తనని జలదృశ్యంలో మొదటి దీక్ష పట్టి అదే మొదలుగా పద్నాలుగేండ్లు వనవాసం పోయినట్టు ఉద్యమ జనవాసాన్ని కొనసాగించిండు ముఖ్యమంత్రి కేసీఆర్. తన అలుపెరగని ఉద్యమ ప్రస్థానంలో భాగంగా తెలంగాణను ఐక్యం చేసిండు.

ఎప్పటికప్పుడు బొలపరిచ్చుడు మాటలు చెప్పి తెలంగాణ జనాల ఆకాంక్షలతోని కాంగ్రెస్ పార్టీ ఆడుకున్నది. అరవయేం డ్ల సంది తెలంగాణ సమాజంతోని వోట్లేయించుకునుడు అక్క ర తీరంగనే తప్పించుకునుడు. ఇట్లాంటి కాంగ్రెస్ ద్రోహపూరిత పరిస్థితుల్లో కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ కెరటాలై ఎగిసిపడుతున్న సందర్భంలో 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చు డో' అని స్వరాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29 నాడు కేసీఆర్ ఆమరణ దీక్ష పట్టిండు. ఉద్యమ సారథి కేసీఆర్ దీక్షకు మద్దతుగా యావత్ తెలంగాణ పిడికిలి బిగించింది. మేధావులు, సామాన్యులు, సర్వ వృత్తులు, సకల జనులు ఎక్కడివాల్లక్కడ ఉద్యమ నిప్పురవ్వలయింన్రు. వారు పెట్టిన ఉద్యమ మంట పల్లె పట్నం తేడాలేకుండా పోరాట దివిటీలను ఎలిగించి తెలంగాణ జైత్రయాత్రను సాగించింది.

కేసీఆర్ నాయకత్వంలో పిడుగులు కురిపించిన తెలంగాణ ఉద్యమానికి ఢిల్లీ పెద్దలు తలవంచక తప్పలేదు. డిసెంబరు 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం ప్రకటన చేసింది. కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించిన సమైక్యవాదులు ఎన్నో కుట్రలు చేసింన్రు. కేంద్రం వెనకకు పోయింది. అయినా వారి కుయుక్తులేవీ కేసీఆర్ పట్టుదల పోరాట పటిమ ముందు నిలబడలేకపోయాయి. చావునోట్లో తలపెట్టి, ప్రాణాలకు తెగిం చి కేసీఆర్ చేసిన పోరాటం చివరకు అంతిమ లక్ష్యాన్ని ముద్దాడి తెలంగాణ ప్రజల 60 ఏండ్ల స్వరాష్ట్ర కాంక్షను 2014 జూన్ 2 నాటికి సాకారం చేసింది. మహోజ్వలమై ప్రజారాసులను కదిలించిన దీక్షా దివస్ స్ఫూర్తిని నాటి మహోన్నత లక్ష్యాన్ని నేటి కీలక సందర్భంలో మనం స్మరించుకోవాల్సి ఉన్నది.

కుటుంబాన్ని సక్కదిద్దాలంటెనే ఆపసోపాలుపడుతున్ననేటి కాలంలో రాష్ట్ర సాధనకోసం పూనుకోవడం మామూలుది కాదు. కొట్లాడే ఇంటోనితోని కాల్లు గుంజే బయటోనితోని తట్టుకొని నిలబడడం ఎంత కష్టం. వచ్చిన తెలంగాణను సదిరి కుదురుకున్న దాకా కాపాడడం ఇంకెంత కష్టం. అది కేసీఆర్ తోని తప్ప సామాన్యులతో అయ్యే పనికాదు. త్యాగాల పునాదుల మీద తెచ్చుకున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానం పదేండ్లు నిండకముందే ఇంత గొప్పగా వెలుగులను విరజిమ్ముతున్నదంటే అల్లటప్పా వ్యవహారం కాదు. అది దీక్షాదక్షుడు, తెలంగాణ ఏకాత్మ కేసీఆర్ వల్లెనే సాధ్యమైంది. అటువంటి తెలంగాణ నేడు అనివార్యమైన ప్రజాస్వామిక పరిస్థితుల్లో మూడోసారి ఎన్నికలకు పోతూ.. నాలుగు బజాట్లకాడ నిలబడ్డది.

నవంబర్ 30 ఎన్నికలకు వొక రోజు ముందుగాల దీక్షా దివస్ వస్తున్నది. అదే స్ఫూర్తితో మరోసారి దీక్షాదక్షులుగా మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం తెలంగాణ సమాజానికి ఉన్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కలలు నిజమయ్యే కాలాన కాంగ్రెస్ గాలానికి చిక్కకుంటా తప్పుదారి మల్లించే చేతులను మనం పసిగట్టాల్సి ఉన్నది. ఎన్నికల పేరుతో ఐదేండ్లకోపాలి మన గడ్డమీదికొచ్చి మనలను రెచ్చగొట్టి మనలో ద్వేషాన్ని నింపిపోతున్న పరాయి రాష్ట్రాల టూరిస్టుల పట్ల వాల్ల ఇక్కడి తొత్తుల పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇది.

అరవై ఏండ్ల సంది మంది మాటలు న మ్మి మల్ల మల్ల ఆగమైన తెలంగాణ ఇప్పుడిప్పుడే కేసీఆర్ బాటల నడుస్తూ వొక దరికిచేరుకుంటున్నది. కుదురుకుంటున్న తెలంగాణను మల్లోపాలి చెదరగొట్టాలని చూడబోతున్న ద్రోహులను తరిమికొట్టాల్సిన స్ఫూర్తిని మనం దీక్షా దివస్ నుండి అందుకోవాల్సి ఉన్నది. తెలంగాణను బతికించిన నాటి కేసీఆర్ దీక్షా స్ఫూర్తితో నేడు తెలంగాణను గెలిపించేందుకు తెలంగాణ సమాజం తిరిగి పట్టుబట్టవలసి ఉన్నది.

కలిసి పనిచేసే క్రమంలో ఉత్పన్నమయ్యే చిన్నచిన్న మనస్పర్థలు, భావోద్వేగాలు, అపార్థాలు, అసంతృప్తులను మనసుమీదికి తెచ్చుకోవద్దు. అడిగిందియ్యలేదని మన కుటుంబంల ఉన్నట్టే అలుగుడు గులుగుడు ఉంటయి. ఘర్షణ ఐక్యత దిశగా సాగాలె. బంధం బలపడేదిక్కుపోవాలి తప్ప బలహీన పడేందుకు కాదు. మనం ఇప్పుడు మన బలాలను పంచుకునే సందర్భంలో ఉన్నాం మన భావోద్వేగ బలహీనతలను కాదు. మన స్వీయ మానసిక ధోరణులను దూరం పెట్టి రేపటి మన పిల్లల భవిష్యత్తు పట్ల సామాజిక తాత్విక చింతనతో ఉండాలి. స్థిత ప్రజ్ఞతతో కూడిన దార్శనికతతో అందరం ఎప్పటోలిగనే ముందుకు సాగాలి. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష. అందుకే 2009 నవంబర్ 29 దీక్షా దివస్ స్ఫూర్తిగా, ఈ నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి కొనసాగింపులో భాగస్వామ్యులమౌదాం.



# ప్రజాస్వామ్య పండగ కోసం.. పల్లెబాట పట్టిన పట్నం వాసులు..



తెలంగాణలో ఓట్ల పండుగ గురువారం జరుగనున్నది. అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉద్యోగ.. ఉపాధి పనుల కోసం హైదరాబాద్ రాగా.. ఈ క్రమంలో నగరం నుంచి వివిధ ప్రాంతాలకు జనం బయలుదేరి వెళు తున్నారు. ఈ క్రమంలో జంటనగరాల పరిధిలోని బస్టాండ్‌లన్నీ ప్రయాణికులతో కిక్కిరిశాయి. జూబ్లీ బస్టాండ్, ఎంజీబీఎస్ బస్టాండ్‌తో పాటు ఉప్పల్ క్రాస్ రోడ్డు ప్రయాణికులతో కళకళలాడాయి. ఎన్నికల సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సైతం అన్ని ఏర్పాట్లు చేసింది.రద్దీ ఉన్న మార్గాల్లో అదనంగా బస్సు సర్వీసులను పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులతో ట్రావెల్స్‌కు చెందిన బస్సులు సైతం కిక్కిరిశాయి. ఇదిలా ఉండగా.. పోలింగ్ సందర్భంగా ఈ నెల 30న ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సిందేనని ప్రైవేటు సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలను ఆదేశించింది. అలాగే, ఐటీ కంపెనీలకు కూడా సర్క్యులర్ జారీ చేసింది. కంపెనీలు సెలవులు ప్రకటించటంతో హైదరాబాద్ నుంచి ఉద్యోగులు స్వగ్రామాల బాటపట్టారు. హైదరాబాద్-విజయవాడ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఉన్నది. అలాగే ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భద్రాచలం, కొత్తగూడెంతో పాటు పలు ప్రాంతాలకు వెళ్లే వాహనాలతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.



# 3 గంటల కరెంట్‌తో రైతులకు కష్టాలు

### ౖ.. 14 ఏండ్లుగా మంచానపడ్డ ఓ రైతు ఆవేదన ఇది..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కరెంట్ కష్టాలు తప్పవు.. మళ్లీ కరెంట్ షాకులతో, పాములు కరిచి చనిపోయే పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. నాడు కరెంట్ కోసం పోయి దొంగలతో దెబ్బలు తిని, 14 ఏండ్ల నుంచి మంచాన పడ్డాను.. ఇప్పటికీ లేవలేక ఉన్నాను అని ఓ రైతు బోరున విలపించాడు. కరెంట్ కష్టాలు రావొద్దంటే, 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌నే మళ్లీ గెలిపించుకోవాలని రైతు లోకానికి పిలుపునిచ్చాడయన.

మాది కొత్తపేట(నల్లగొండ).. నా పేరు లింగ. 14 సంవత్సరాల కిందట బాయికాడ మోటారు పెట్టొద్దమని పోయిన. కరెంట్ లేదు. ఇంటికి వద్దామని అనుకునే లోపే ఇద్దరు దొంగలు వచ్చి కొట్టారు. ఏమైందంటే.. కరెంట్ మంచిగా ఉంటలేదు. పొద్దున్నాదాకా 4 గంటలు, రాత్రి పూట 3 గంటల కరెంట్ ఇచ్చేటోళ్లు. ఏ టైంలో వస్తుందో ఎప్పుడు పోతదో అని పోయిన. ఆ రోజు కరెంట్ లేదు. ఇక ఇంటికి వద్దామని వస్తుంటే దొంగలు ఉన్నవన్నీ ఊడగుంజుకుపోదామని కొట్టారు. బొక్కలు ఇరగ్గొట్టారు. అప్పట్నుంచి ఇప్పటి దాకా ఇదే పరిస్థితి. 14ఏండ్ల నుంచి మంచాన పడ్డాను. గోసపడుతున్నా. ఎన్ని మందులు వాడిన తగ్గట్లేదు.

కేసీఆర్ ప్రభుత్వంలో కరెంట్ మంచిగ వస్తుంది. రైతులు హాయిగా పండుకుంటున్నారు ఇండ్లలో. పొలాలు మంచిగా పారుతున్నాయి. అప్పుడేమో కాపలా ఉండేటోళ్లు. ఇప్పుడు నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కరెంట్ కష్టాల కారణంగా దెబ్బలు తిన్నోళ్లు, పాములు కరిచి సచ్చినోల్లు ఉన్నారు. ఇప్పుడున్న కరెంట్ అప్పుడు ఉంటే ఆ కాపలా పోకుండా స్విచ్ వేస్తే అదే పారుతుండే. నన్ను దొంగలు కొట్టకపోదురు. మంచాన పడకపోయేవాడిని. ఉన్నకాడికి వ్యవసాయం చేసుకునేటోడిని.

రైతుబంధు, రైతుబీమా, కరెంట్ మంచిగా ఉంది. రైతుకు ఇబ్బంది అనే మాట లేదు. పంటకు మద్దతు ధర ఉంది. వ్యవసాయం బాగుంది. ఆనాడు కరెంట్ లేదు. మూడు గంటల కరెంట్‌తో రైతులకు కష్టాలు తప్పవు. పొలం పారదు.. పంట పండదు. అప్పుడు మోటార్లు కాలిపోయేవి. మూడు గంటల కరెంట్‌తో పొలం ఎప్పుడు పారుతది. అదే సమయంలో సబ్ స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏమన్న అయితే ఎలా..?



రైతుకు ఇంకో నౌకరి లేదు.. వారికి వ్యవసాయమే నౌకరి. రైతు ఎట్ల బతకాలే. రైతు కష్టాలను తీర్చుతున్నది కేసీఆర్ మాత్రమే. కేసీఆర్ పాలన బాగుంది. కరెంట్ విషయంలో ఈ ప్రభుత్వం బాగా పని చేస్తుంది. ఆనాడు కరెంట్ లేకపోవడం వల్లే బావుల కాడికిపోయి.. దొంగలతోని దెబ్బలు తిన్నాను. కరెంట్ మంచిగా ఉంటే నేను దొంగలతో దెబ్బలు తినకపోయేవాడిని, ఇట్ల మంచాన పడకపోయేవాడిని. ఈ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలి. ఆయన కన్నతండ్రిలా ఉన్నారు జనాలకు అని రైతు లింగ తెలిపాడు.

# తెలంగాణలో ఎన్నికలు.. ఏపీ ఉద్యోగులకు సెలవు



అమరావతి : తెలంగాణలో రేపు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకుగాను ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. అయితే ఈ సెలవు అందరికీ కాదని స్పష్టం చేసింది. ఏపీలో ఉద్యోగం చేస్తూ తెలంగాణలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునే వారికి వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం వినతి మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా సెలవు మంజూరు చేశారు. తెలంగాణలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు సరైన ఆధారాలు చూపించి సెలవు పొందవచ్చని సూచించింది. గురువారం తెలంగాణలోని 33 జిల్లాలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగనున్నాయి. కొన్ని జిల్లాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణ, ఆంధ్ర సరిహద్దులో అనేక మంది ఉద్యోగులు ఇరు జిల్లాలో పనిచేస్తున్నందున ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కేసీఆర్ హయాంలో ఊహించని అభివృద్ధి: మంత్రి తలసాని



హైదరాబాద్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటేసి పార్టీని మరోసారి గెలిపించాలని హైదరాబాద్ నగర ఓటర్లకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాతనే హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎవరూ ఊహించని స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.

రోడ్ల విస్తరణ, అభివృద్ధి, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కోసం నూతన రోడ్ల నిర్మాణం, అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. అదేవిధంగా గత ప్రభుత్వాల హయాంలో నిరాధరణకు గురైన పార్కులను కూడా ఎంతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తాగునీటి సమస్యను కూడా పరిష్కరించారని చెప్పారు. ఊరూరా వైకుంఠదామాలను నిర్మించారన్నారు. ఇవే కాకుండా శాంతిభద్రతల నిర్వహణ బేస్ష్గా ఉందని తెలిపారు. 24 గంటల విద్యుత్, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారాన్ని అందిస్తుండటంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చి %×ు% రంగ పరిశ్రమల ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో హైదరాబాద్ నగరం అద్భుతమైన నగరంగా రూపుదిద్దుకున్నదని తలసాని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరం గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. పెన్షన్ లు, కళ్యాణలక్ష్మి, %ఖజ=% కిట్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలులో సైతం తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇక ముందు కూడా కొనసాగడానికి ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి %దీ=ా% పార్టీకి మద్దతు తెలపాలని నగర ప్రజలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలకు బంగారు బాటలువేసే అవకాశం కల్పించిన వారవుతారని ఆయన పేర్కొన్నారు.

# నేడు చింతమడకకు సీఎం కేసీఆర్..

## ఏర్పాట్లను పరిశీలించిన సీపీ శ్వేత



సిద్దిపేట : అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలోని 13వ పోలింగ్ కేంద్రంలో ఓటు హకు వినియోగించుకునేందుకు సీఎం కేసీఆం గురువారం రానున్నారు. ఈ మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత బుధవారం గ్రామానికి చేరుకొని ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్, పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్‌బందోబస్తుపై తగిన ఆదేశాలు ఇచ్చారు. ప్రతిసారి కేసీఆర్ స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. కాగా, జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాట చేశారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట కమీషనరేట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది, స్థానిక సాయుధ బలగాలు, జిల్లా హోంగార్డులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్‌లు, హోంగార్డ్‌లు, రైల్వే పోలీసులతో పాటు కేంద్ర బలగాలు సీఆర్‌పీఎఫ్, జార?ండ్ రాష్ట్రం ఆర్మ్‌డ్ ఫోర్స్, అధికారులు, సిబ్బందితో మొత్తం 2,632 మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లాలో నేడు జరిగే ఎన్నికలకు సంబంధించి 278 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీసులు గుర్తించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ చేసి. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేశారు. అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా 10 డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

# బండి సంజయ్ డబ్బులు, మద్యం పంపిణీ చేయలేదని భాగ్యలక్ష్మి టెంపుల్‌లో ప్రమాణం చేస్తావా?



కరీంనగర్ : బీఆర్ఎస్ మంచి మెజార్టీతో నాలుగోసారి విజయం సాధించబోతున్నదని, దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా మేము మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోబపెట్టేందుకు డబ్బుల పంపిణీకి వెళ్లిన బండి సంజయ్ సీసీ ఫుటేజ్‌ను బయటపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరీంనగర్‌లో బండి సంజయ్ అకృత్యాలతో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని బండి సంజయ్‌ని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌కి నిరాశే మిగిలింది.

ధర్మం కోసం అని దేవుడి పేరు చెప్పే బండి సంజయ్ ఒక్క గుడికి పైసా ఇవ్వలేదని విమర్శించారు. మేము వెంకటేశ్వర స్వామి గుడి, ఇస్కాన్ కడుతుంటే బండి సాయం ఏది?ఎంపీగా బండి సంజయ్ ఘోరంగా విఫలం అయ్యారని మండిపడ్డారు.
నిన్న ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించి బీజేపీ వాళ్లు డబ్బులు, మద్యం పంపిణీ చేశారు. బండి సంజయ్ కొత్తపల్లిలో చాలా దారుణంగా వ్యవహరించాడు. పార్లమెంటు సభ్యుడి స్థాయిలో హుందాగా ఉండాల్సిన వారు అలా చేయడం ఏంటి ?

సంజయ్ డబ్బులు, మద్యం పంపిణీ చేయలేదని భాగ్యలక్ష్మి టెంపుల్‌లో ప్రమాణం చేస్తారా..? అని సవాల్ విసిరారు.
నిన్న కొత్తపల్లిలో డబ్బులు పంపిణీ చేస్తుంటే మా వాళ్లు పట్టుకున్నారు. డబ్బులు పంచుతూ బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయి, రివర్స్‌లో అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంచుతున్నారని గొడవ చేశారు. బండి సంజయ్ డబ్బులు పంచారని సీసీ ఫుటేజీలో చాలా క్లియర్ గా కనిపించిందన్నారు. ఇంట్లో ఉన్న మా కార్యకర్తపై స్వయంగా దాడులు చేసాడు. మేము డబ్బులు పంచుతున్నారని ఆరోపిస్తున్న సంజయ్ మొదట పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని సూటిగా ప్రశ్నించారు.ఒక ఎంపీవి అయి ఉండి గుండాలను తీసుకుపోయి దాడులు చేస్తావా..ఇంట్లో ఉన్న కార్యకర్తను కొట్టి బూతులు తిడతావా? ఇదేనా దేశం, కోసం ధర్మం కోసం పని చేయడమని ఫైర్ అయ్యారు. బండి సంజయ్ చూపెట్టిన ఓటర్ లిస్ట్ వారి కారులోనే దొరికింది. మా మీద బురద చల్లుతున్నాడు. లక్ష సెల్ ఫోన్లు అని ప్రచారం చేసిన సంజయ్ అవి ఎక్కడ ఉన్నాయి. నిజంగా మేము పంచినట్లయితే ఒక్కటైనా చుపించాలిగా ? సీఎంఓ నుంచి అధికారులు వచ్చి డబ్బులు ఎందుకు పంచుతారన్నారు. మళ్లీ నీ బూటకపు మాటలు నమ్మే స్థితిలో కరీంనగర్ ప్రజలు లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో బండి సంజయ్ ఓడిపోవడం ఖాయమన్నారు.

# ఇప్పుడున్నట్టు అప్పుడు కరెంట్ ఉంటే మా అన్న బతికేది..

బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇవ్వడంతో రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. కానీ అదే కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ సరిగా లేక ఎంతో మంది రైతులు చనిపోయారు. ఇప్పుడున్నట్టు అప్పుడు కరెంట్ ఉంటే మా అన్న బతికేది.. అని ఓ సోదరుడు ఆవేదన వ్యక్తం చేశాడు.
మాది వికారాబాద్ జిల్లా.. 2005లో కరెంట్ షాక్‌తో మా అన్న చనిపోయిండు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ వస్తుండే, పోతుండే. రాత్రి పూట చేనుకు నీళ్లుపెడుదామని పోయిండు. కరెంట్ సమయానికి రాకుండే.. మోటార్ వేయడానికి పోయి కరెంట్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిండు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండే. కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెల్వదు. దేలో కూడా సక్రమంగా ఉండకుండే. కరెంట్ లేక రాత్రి పూట బావుల వద్దనే పడుకుని, మోటార్లు వేసుకునేది. రాత్రిపూట వచ్చిన కూడా ఒక రెండు గంటలు కూడా సరిగ్గా ఉండకపోయేది. కరెంట్ కోసం కావలి కూర్చోనేది.

మా వదిన మతి స్థిమితం కోల్పోయింది
ఇప్పుడున్నట్టు అప్పుడు కరెంట్ ఉంటే మా అన్న బతికేది. మా అన్నకు ఇద్దరు పిల్లలు. ప్రయివేటు జాబులు చేస్తున్నరు. మా అన్న కరెంట్ షాక్‌తో చనిపోయాక మా వదిన కూడా డిప్రెషన్లోకి వెళ్లింది. పనికి పోతూ పోతూ బస్సులో నుంచి కిందపడి మతి స్థిమితం కోల్పోయింది. కోమాలోకి వెళ్లిపోయింది. ఇప్పటికీ ఇబ్బంది పడుతోంది. భర్త చనిపోవడతోనే ఆమె అలా తయారైంది. భర్త లేని లోటును ఎవరూ తీర్చలేదు.

మా నాన్న కూడా బాగా మానసికంగా కుంగిపోయి..
కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెక్ట్‌గా కరెంట్ ఇచ్చిఉంటే మా అన్న బతికేది. కరెంట్ లేకనే రాత్రిపూట పోయి చనిపోయిండు. ఆ కాలంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉండి ఉంటే మా అన్న చనిపోయేది కాదు. మా అన్న లేకపోవడంతో ఆయన పిల్లలు ఇప్పుడు మెకానిక్‌లు అయ్యారు. అన్న ఉంటే మంచిగా చదివిపించి ఏదో ఉద్యోగాలు వస్తుండే. మా పెద్ద దిక్కు అన్న దూరమైపోయిండు. మా నాన్న కూడా బాగా మానసికంగా కుంగిపోయి ఆయన కూడా చనిపోయాడు. భర్త చనిపోయాక మా వదిన ఎన్నోకష్టాలు పడ్డది.

60 ఏండ్ల నుంచి చేయని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తదా..?
బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో 24 గంటల కరెంట్ వస్తుంది. తెలంగాణ ప్రభుత్వంచాలా మంచి పని చేసింది రైతులకు. 60 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా మంది చనిపోయారు. ఇప్పుడు రైతు చనిపోతే 5లక్షల బీమా వస్తుంది. ఇది రైతు కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంది. అప్పుడు ఏ బెనిఫిట్స్ లేవు. ఇప్పుడు రైతుబంధు వస్తుంది. మా పెద్ద దిక్కు చనినపోయిన తర్వాత మా కుటుంబం చిన్నాభిన్నమైపోయింది. ఇప్పుడు రైతులు సుఖంగా ఉన్నారు. మూడుగంటల కరెంట్ ఇస్తే.. సరిపోదు. 10 హెచ్‌పీ మోటారే ఉండదు. 2 ఇంచుల నీళ్లకు 3 హెచ్‌పీ మోటారు సరిపోతది. ఒక ఎకర భూమి కూడా పారదు. 60 ఏండ్ల నుంచి చేయని కాంగ్రెస్ ఇప్పుడు చేస్తదా..? అని అతను ప్రశ్నించాడు.



# బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి

### బీజేపీ, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం

### ఎంఐఎం అధినేత, ఎంపీ ఒవైసీ విమర్శ

### సబితా ఇంద్రారెడ్డికి మజ్లిస్ పార్టీ మద్దతు

బడంగ్‌పేట, నవంబర్ 28: మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తున్నదని ఎంఐఎం పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒకటేనని, బయటకు శత్రువులుగా చూపించుకున్నప్పటికీ, వాటిమధ్య లోపాయికారీ ఒప్పందం ఉన్నదని విమర్శించారు. మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహీన్‌నగర్‌లో సోమవారం రాత్రి ఎంఐఎం నిర్వహించిన సభలో ఒవైసీ మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం కేసీఆర్ జల్‌పల్లి మున్సిపాలిటీకి భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. తనపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారానికి భయపడేది లేదని స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న ప్రత్యేక ఐటీ హబ్‌లో మైనార్టీలకు భారీగా ఉద్యోగాఉ వస్తాయని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రాల పేర్లు, హైదరాబాద్ పేరు మారుస్తుందని, అలాంటి పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. మహేశ్వరంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించడానికి ముస్లింలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముస్లిం ప్రాంతాలు అభివృద్ధి కావాలంటే మళ్లీ బీఆర్ఎస్ రావాలని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం ప్రశాంతంగా ఉందని చెప్పారు. గత పదేండ్లలో తెలంగాణలో ఎలాంటి అల్లర్లు జరగలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే నగరంలో అలజడులు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తారని చెప్పారు.



## ఢిల్లీలో స్వల్పంగా మెరుగుపడిన గాలి నాణ్యత.. పలు ఆంక్షలు సడలింపు..!



దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల గాలి నాణ్యత సూచీ మెరుగుపడింది. దీంతో బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ కార్లపై నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేసింది. వాహన కాలుష్యాన్ని అరికట్టడంలో సహాయపడటానికి గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ కింద మూడో దశ ఆంక్షలు అమలు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయా కార్ల వాహనదారులు ఆంక్షలు సడలించడంతో ఢిల్లీ, గురుగ్రామ్, ఫరీదాబాద్, నోయిడా, ఘజియాబాద్‌తో సహా జాతీయ రాజధాని ప్రాంతంలోకి అనుమతి ఉండనున్నది. కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించేందుకు ఢిల్లీ సర్కారు సమావేశమై చర్చించింది.

కాలుష్యాన్ని నియంత్రించేందుకు తప్పనిసరిగా ఆంక్షలను అమలు చేయాలని ఆదేశించింది. వాహనాలకు సంబంధించి పీఎస్‌యూ సర్టిఫికెట్లను తనిఖీ చేయాలని పోలీసులకు సూచించింది. నిబంధనలు ఉల్లంఘించిన వాహన యజమానులకు రూ.20వేల వరకు జరిమానా విధించారు. ప్రభుత్వ డేటా ప్రకారం ఎన్‌సీఆర్ పరిధిలో 36శాతం వాహనాలు కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఎన్‌సీఆర్ ప్రాంతంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు, వ్యూహాన్ని రూపొందించే బాధ్యతను ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ సమావేశమైంది. ఈ సందర్భంగా ఆంక్షలుపై పలు నిర్ణయాలు తీసుకున్నది. స్వల్పంగా గాలి నాణ్యత మెరుగుపడడంతో పలు ఆంక్షలు సడలించింది.

## ఫేస్‌బుక్ ఫ్రెండ్‌ను కలిసేందుకు పాక్ వెళ్లిన అంజు.. భారత్‌కు తిరిగిరాక



అమృత్‌సర్‌ఎ ఫేస్‌బుక్ ఫ్రెండ్‌ను కలిసి అతడ్ని పెళ్లాడేందుకు పాకిస్థాన్ వెళ్లిన రాజస్థాన్‌కు చెందిన అంజు బుధవారం భారత్‌కు తిరిగి వచ్చింది. తాను సంతోషంగా ఉన్నానని, ఇంకేం చెప్పలేనని మీడియాతో అన్నది. పాకిస్థాన్, పంజాబ్ సరిహద్దులోని వాఘా బోర్డర్ ద్వారా భారత్‌కు తిరిగి చ్చిన అంజును దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బీఎస్ఎఫ్ క్యాంప్ వద్ద ఆమెను ప్రశ్నించారు. ఆ తర్వాత అమృత్‌సర్ విమానాశ్రయానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి విమానంలో ఢిల్లీకి తరలించారు. అంజు పాకిస్థాన్‌కు వెళ్లడంపై మరింతగా ప్రశ్నించనున్నారు.

కాగా, రాజస్థాన్ భివాడి జిల్లాకు చెందిన 34 ఏళ్ల అంజు రాఫెల్, పాకిస్థాన్‌కు చెందిన 29 ఏళ్ల నస్రుల్లా మధ్య ఫెస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పెళ్లై, ఇద్దరు పిల్లలున్న అంజు ఈ ఏడాది జూలైలో పాకిస్థాన్‌కు వెళ్లి ప్రియుడ్ని కలిసింది. అక్కడ వారిద్దరూ పెళ్లి చేసుకోవడంతోపాటు ఆమె ఇస్లాం మతంలోకి మారి తన పేరును ఫాతిమాగా మార్చుకున్నట్లు వార్తలొచ్చాయి.

మరోవైపు ఈ విషయం తెలుసుకున్న రాజస్థాన్‌కు చెందిన అంజు భర్త అరవింద్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే అరవింద్‌తో పెళ్లి కోసం అంజు క్రైస్తవ మతంలోకి మారినట్లు తెలిసింది. కాగా, 15 ఏళ్ల కుమార్తె, ఆరేళ్ల కుమారుడ్ని కలిసేందుకు తిరిగి భారత్ వస్తున్నట్లు అక్టోబర్‌లో అంజు తెలిపింది. అలాగే తాను కూడా రాజస్థాన్‌కు వెళ్లేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి అనుమతి కోరినట్లు నస్రుల్లా చెప్పాడు. అనుమతి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని అన్నాడు.


## మణిపూర్ తిరుగుబాటు గ్రూప్ యూఎన్ఎల్ఎఫ్, కేంద్రం మధ్య.. శాంతి ఒప్పందం

ఇంఫాల్: మణిపూర్‌లోని తిరుగుబాటు గ్రూపు యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (యూఎన్ఎల్ఎఫ్), కేంద్రం, ఆ రాష్ట్ర ప్రభుత్వం మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఆరు దశాబ్దాలుగా కొనసాగిన సాయుధ ఉద్యమానికి ఆ మిలిటెంట్ సంస్థ ముగింపు పలికింది. ఆయుధాలు అప్పగించడంతోపాటు శాంతి ఒప్పందంపై సంతకం చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం ఈ విషయం తెలిపారు. మణిపూర్ లోయ ప్రాంతాల్లో ప్రభావితంగా ఉన్న పురాతన సాయుధ సమూహం యూఎన్ఎల్ఎఫ్ హింసను వీడి ప్రధాన స్రవంతిలో చేరడానికి అంగీకరించినట్లు చెప్పారు. పురోగతి పథంలో ప్రయాణించేందుకు ప్రజాస్వామ్యంలోకి వారిని స్వాగతిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. యూఎన్ఎల్ఎఫ్ క్యాడర్ తమ ఆయుధాలను అప్పగించిన వీడియోను కూడా షేర్ చేశారు.
కాగా, మణిపూర్‌లోని లోయ ప్రాంతంలో మెజార్టీ వర్గమైన మైతీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. కొండ ప్రాంతాల్లో ఆధిక్యత ఉన్న కుకీ వర్గం ప్రజలు దీనిని వ్యతిరేకించారు. మే 3న భారీ ర్యాలీ నిరసన నిర్వహించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. నాటి నుంచి అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో మణిపూర్ అల్లాడిపోయింది. సుమారు 200 మంది ప్రజలు మరణించగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు.
మరోవైపు మణిపూర్‌లో జాతి హింస చెలరేగిన తర్వాత లోయ ప్రాంతానికి చెందిన నిషేధిత సంస్థ యూఎన్ఎల్ఎఫ్‌తో ప్రభుత్వం శాంతి చర్చలు జరుపడం ఇదే తొలిసారి. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఎనిమిది మైతీ తీవ్రవాద సంస్థలపై ఇప్పటికే ఉన్న నిషేధాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నవంబర్ 13న పొడిగించింది. వాటిని చట్టవిరుద్ధ సంఘాలుగా ప్రకటించింది. ఈ నిషేధిత గ్రూప్‌లో యూఎన్ఎల్ఎఫ్ కూడా ఉంది.

కాగా, తిరుగుబాటు సంస్థ యూఎన్ఎల్ఎఫ్‌తో చారిత్రాత్మక శాంతి ఒప్పందంపై సంతకం చేయబోతున్నట్లు మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ నవంబర్ 26న ప్రకటించారు. అలాగే మణిపూర్‌లోని మైతీ మిలిటెంట్ గ్రూపులపై నిషేధాన్ని అమలు చేయడం, ఆంక్షలు కొనసాగించాలా వద్దా అని నిర్ణయించడానికి ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసినట్లు హోం మంత్రిత్వ శాఖ మంగళవారం ప్రకటించింది.



## 2026 నాటికి దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సెక్షన్ పూర్తి



న్యూఢిల్లీ : దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ సెక్షన్ గుజరాత్‌లోని బిలిమొర-సూరత్ మధ్య 50 కిలోమీటర్ల స్ట్రెచ్ 2026 ఆగస్ట్ నాటికి పూర్తవుతుందని రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. దేశ రైల్వే నెట్‌వర్క్, సేవల ప్రక్షాళనకు భారీ ప్రణాళికలను ఆయన ప్రకటించారు. ట్రాక్‌లపై రైళ్లు ఢీకొనడంపై అభివృద్ధి చేసిన వార్నింగ్ సిస్టం కవచ్ వ్యవస్థ గురించి కూడా ఆయన మాట్లాడారు.

ఏనుగులను రైళ్లు ఢీకొనకుండా నిరోధించే గజ్‌రాజ్ సిస్టం అభివృద్ధిపై కీలక వివరాలు వెల్లడించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కోసం ట్రాక్‌లు నిర్మిస్తామని మంత్రి చెప్పారు. ఇక బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో పనులు ఊపందుకున్నాయని వంద కిలోమీటర్ల పరిధిలో ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో వయడక్ట్‌ల నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు.
ఇందులోనే బిలిమోర-సూరత్ సెక్షన్ అంతర్భాగంగా ఉందని మంత్రి తెలిపారు. వల్సద్, నవ్‌సారీ, సూరత్, వదోదర, ఆనంద్ జిల్లాల్లో పూర్తయిన వయడక్ట్‌లను చూపుతూ మంత్రి అశ్వని వైష్ణవ్ ట్విట్టర్‌లో ఓ వీడియోను పోస్ట్ చేశారు.

## అమెరికా ఆరోపణలపై భారత్ సీరియస్..! విచారణ కోసం కమిటీ ఏర్పాటు..!



అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, అమెరికాలో పన్నుని చంపేందుకు విఫల ప్రయత్నం జరిగిందని బ్రిటిష్ దినపత్రిక అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ కథనాన్ని ప్రచురించింది.

ఇందులో భారత ప్రమేయం ఉందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే భారత్ స్పందించింది. తాజాగా ఈ వ్యవహారంపై విచారణ కమిటీని వేశారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. భారత్-అమెరికా భద్రతా సహకారంపై చర్చ సందర్భంగా వ్యవస్థీకృత నేరస్థులు, గన్ రన్నర్స్, ఉగ్రవాదులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్ తనవంతుగా అమెరికా పక్షం నుంచి సమాచారాన్ని సేకరించింది, దాన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు.

ఎందుకంటే మన జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూను హతమార్చేందుకు పన్నిన కుట్రను అమెరికా భగ్నం చేసిందని బ్రిటిషన్ దినపత్రిక కథనంలో పేర్కొంది. ఈ కుట్రలో భారతదేశం ప్రమేయం ఉందని అమెరికా ఆరోపించడంతో పాటు భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. అయితే, హత్య ఘటన ఎప్పుడు జరిగిందో మాత్రం పేర్కొనలేదు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిపై న్యూయార్క్ జిల్లా కోర్టులో సీల్డ్ కేసు దాఖలు చేయగా.. ఆ కవరు తెరిచిన తర్వాతే నిందితుడు ఎవరో తేలనుంది.

## భార్యాభర్తల మధ్య గొడవ.. ఢిల్లీలో ల్యాండ్ అయిన బ్యాంకాక్ విమానం




భార్యాభర్తల మధ్య గొడవ బ్యాంకాక్‌కు వెళ్లాల్సిన ఓ విమానాన్ని ఢిల్లీకి మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అయినట్లు అధికారులు తెలిపారు.
లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్‌కు చెందిన %యాఎ%772 విమానం మ్యూనిచ్ నుంచి బ్యాంకాక్‌కు బయల్దేరింది. అయితే విమానం గాల్లో ఉండగానే అందులోని జర్మన్ వ్యక్తి అతని థాయ్ భార్య మధ్య వివాదం మొదలైంది. అదికాస్తా కాసేపటికి తీవ్రమైన వాగ్వాదానికి దారితీసింది. ఈ క్రమంలో తన భర్తపై థాయ్ మహిళ విమాన సిబ్బందికి ఫిర్యాదు చేసింది. భర్త తనని బెదిరిస్తున్నాడంటూ వారి సాయం కోరింది. దీంతో క్రూ సిబ్బంది ఈ విషయాన్ని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ దృష్టికి తీసుకెళ్లారు.

విమానాన్ని ముందుగా పాకిస్థాన్ విమానాశ్రయంలో దించేందుకు అనుమతి కోరారు. అయితే అందుకు అధికారులు ఒప్పుకోలేదు. చివరికి ఢిల్లీలో ల్యాండింగ్‌కు అనుమతి లభించింది. దీంతో విమానం ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ కాగానే భర్తని ఫ్లైట్ నుంచి దింపి ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీకి అప్పగించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత కాసేపటికి విమానం బ్యాంకాక్‌కు వెళ్లినట్లు తెలిపారు.

## ప్రియుడైన సహోద్యోగి ఫోన్‌లో 13,000కు పైగా నగ్న ఫొటోలు.. ప్రియురాలు షాక్

బెంగళూరు: ప్రియుడైన సహోద్యోగి మొబైల్ ఫోన్‌లో 13,000కు పైగా మహిళల నగ్న ఫొటోలు ఉండటాన్ని ప్రియురాలు చూసింది. (%ఔశీఝఱ ాష్ట్రశీఏఎవం%) అందులో తనతోపాటు మరి కొందరు అమ్మాయిల నగ్న ఫొటోలు ఉండటంతో ఆమె షాక్ అయ్యింది. పని చేసే సంస్థకు ఈ విషయం చెప్పింది. దీంతో ఆ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. 22 ఏళ్ల యువతి ఒక బీపీవో సంస్థలో పని చేస్తున్నది. సహోద్యోగి అయిన 23 ఏళ్ల ఆదిత్య సంతోష్, ఆమెకు మధ్య సన్నిహిత సంబంధం ఉంది. వారిద్దరూ సన్నిహితంగా ఉన్నప్పుడు అతడి మొబైల్ ఫోన్‌లో ఫొటోలు తీసుకున్నారు.
కాగా, ఒక రోజు ఆఫీస్‌లో ఉండగా ఆ యువతి ఆదిత్య మొబైల్ ఫోన్ తీసుకుంది. గ్యాలరీ ఓపెన్ చేసి అందులో ఉన్న ఫొటోలు చూసింది. సుమారు 13,000కుపైగా అమ్మాయిల నగ్న ఫొటోలు ఉండటం చూసి ఆమె షాక్ అయ్యింది. వాటిలో తనతోపాటు అక్కడ పని చేసే ఇతర మహిళల నగ్న ఫొటోలు ఉండటంతో ఆందోళన చెందింది. పనిచేసే బీపీవో సంస్థకు ఈ విషయాన్ని చెప్పింది. దీంతో ఆ సంస్థకు చెందిన లీగల్ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కేరళ గవర్నర్‌కు 'సుప్రీం' మందలింపు..!

### సీఎంతో కలిసి కూర్చొని పరిష్కారం కనుగొనాలని ఆదేశం..!



కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సర్వోన్నత న్యాయస్థానం బుధవారం మందలించింది. ప్రభుత్వ బిల్లులను ఆమోదించడంలో విపరీతమైన జాప్యం జరుగుతుందంటూ కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా పంజాబ్ కేసును గుర్తించింది. బిల్లులపై గవర్నర్‌కు వీటో అధికారం లేదని, ఎలాంటి చర్యలు తీసుకోకుండా బిల్లును పెండింగ్‌లో ఉంచేందుకు ఎలాంటి స్వేచ్ఛ ఉండదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. గవర్నర్‌కు కొన్ని రాజ్యాంగపరమైన అధికారాలు అప్పగించబడ్డాయని.. ఈ అధికారాన్ని రాష్ట్ర శాసనసభల సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఉపయోగించలేమని తేల్చి చెప్పింది.
అయితే, గవర్నర్ ఎనిమిది బిల్లులపై నిర్ణయం తీసుకున్నారని సుప్రీంకోర్టు తెలిపింది. బిల్లులపై చర్చించేందుకు సంబంధిత మంత్రితో పాటు పినరయి విజయన్‌తో భేటీ కావాలని కోర్టు సూచించింది. ఎనిమిది బిల్లుల్లో ఏడింటిని రాష్ట్రపతి పరిశీలన కోసం రిజర్వ్ చేయగా.. ఒక బిల్లును ఆమోదించినట్లు గవర్నర్ కార్యాలయం తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సుప్రీంకోర్టు డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి తెలుపగా.. కోర్టు పరిగణలోకి తీసుకున్నది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గడువులోగా ఆమోదించడం, లేదంటే తిరస్కరించడంపై గవర్నర్లకు మార్గదర్శకాలు జారీ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను సవరించడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. బిల్లుకు సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రి, ఇన్‌చార్జి మంత్రి ఇద్దరితోనూ గవర్నర్ చర్చిస్తారని రికార్డులో ఉంచుతామని ధర్మాసనం పేర్కొంది.

## ఆహారం తిన్న 90 మంది రైలు ప్రయాణికులకు అస్వస్థత

ముంబై: ఆహారం తిన్న 90 మంది రైలు ప్రయాణికులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు వెంటనే స్పందించారు. స్టేషన్‌కు చేరుకున్న రైలు వద్దకు డాక్టర్లు, వైద్య సిబ్బందిని రప్పించారు. అస్వస్థతకు గురైన ప్రయాణికులకు చికిత్స అందించారు. మహారాష్ట్రలోని పూణెలో ఈ సంఘటన జరిగింది. చెన్నై నుంచి పుణె వెళ్తున్న భారత్ గౌరవ్ రైలులో సుమారు వెయ్యి మంది ప్రయాణించారు. అయితే మంగళవారం పూణె చేరే ముందు ఆ రైలులో ఆహారం తిన్న సుమారు 90 మంది ప్రయాణికులు అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజన్ వల్ల వాంతులు, కడుపులో నొప్పి, విరోచనాలు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడ్డారు.

కాగా, ఈ విషయం తెలుసుకున్న పూణె రైల్వే అధికారులు వెంటనే స్పందించారు. రైల్వే, స్థానిక డాక్టర్లు, వైద్య సిబ్బందిని వెంటనే రైల్వే స్టేషన్‌కు రప్పించారు. పూణెకు చేరుకున్న ఆ రైలులో అస్వస్థతకు గురైన ప్రయాణికులకు వెంటనే వైద్య చికిత్స అందించారు.

మరోవైపు భారత్ గౌరవ్ యాత్ర రైలును ఒక ప్రైవేట్ సంస్థ బుక్ చేసుకున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. కలుషిత ఆహారం నమూనాలు సేకరించినట్లు పేర్కొంది. ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పింది. అనంతరం ఆ కంపెనీపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది.



# నేడు ఈవీఎం పరికరాల తరలింపు

- వాహనాలు,భద్రత బలగాల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో పర్యవేక్షన
- రామగుండం డిస్ట్రిబ్యూటింగ్ సెంటర్,రిసెప్షన్ సెంటర్ ల యందు ఈవీఎం పరికరాల సరిచూసుకునుట, కేటాయింపు,సూచనలు
- సెక్టర్ అధికారులకు వారి పోలింగ్ సామాగ్రి,తరలింపు ప్రక్రియ దిశ నిర్దేశాలు సూచనలు.
- రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ రామగుండం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 29/అక్షరం న్యూస్:** 23-రామగుండం నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో సెక్టర్ అధికారులకు వారి వారికి కేటాయించిన ఈవీఎం పరికరాలను సరిచూసుకొని వారి పోలింగ్ కేంద్రాలకు తరలించుట పలు సూచనలు చేశారు.రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ మాట్లాడుతూ గుర్తింపు పొందిన వాహనాలలో, కేటాయించబడిన భద్రత బలగాల తో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి తరలించే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల యందు మౌలిక వసతులు త్రాగునీరు,దివ్యంగుల సౌకర్యార్థం వీల్ చైర్,రాంప్,విద్యుత్,నీటి సౌకర్యం,వెబ్ కాస్టింగ్, తదితర ముఖ్యమైన అంశాలపై వివరణ సూచనలు చేశారు.పిఓ,ఏపిఓ,ఓపిఓలను విధులను వివరిస్తూ పూర్తి బాధ్యతగా సజావుగా పోలింగ్ ముగించాలని చేశారు.ఈవీఎం పరికరాల నందు సాంకేతిక లోపాలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు పోలింగ్ కేంద్ర పరిసరాల్లో తలెత్తినచో తక్షణమే సంబంధిత సెక్టర్ అధికారులకు, భద్రత బలగాలకు సమాచారం అందించాలని తెలిపారు.ఈసీఐఎల్ ఇంజనీర్లు, మాస్టర్ ట్రైనర్స్ సమక్షంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ నందు టేబుల్ ఇన్చార్జిలచే ఈవీఎం పరికరాలు, పోలింగ్ సామాగ్రిని అప్పగిస్తూ వాటిని అమర్చుటకు సరి చూసుకునుటాకు తగిన సూచనలను జాగ్రత్తగా వివరించారు. నవంబర్ 30న ఉదయం పోలింగ్ కేంద్రాలలో మాకు పోలింగ్ సమర్థవంతంగా నిర్వహించి, పోలింగ్ ఏజెంట్లచే సమన్వయంతో నడుచుకుంటూ, ఓటర్ల యొక్క సందేహాల పై స్పష్టత ఇస్తూ, పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ పోలింగ్ సజావుగా ముగిసేలా, అనంతరం ఈవిఎమ్ పరికరాలను పకడ్బందీగా కౌంటింగ్ కేంద్రాలకు తరలించుటకు గుర్తింపు పొందిన వాహనాల్లో ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలని ఉద్దేశం చేశారు.పోలింగ్ కేంద్రాల యందు సాయంత్రం 5 గంటలకి కాంపౌండ్ గేట్ మూసివేయాలని, 5 గంటల లోపు క్యూ పద్ధతులను ఓటర్లను పూర్తి చివరి ఓటు నమోదు వరకు అనుమతించాలని నిబంధనలను వివరించారు. అదేవిధంగా రామగుండం రిటర్నింగ్ కార్యాలయం నందు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రం ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూములు, ఇవి ఏం పరికరాలను తరలించడం పర్యవేక్షించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, ఈవీఎం పరికరాల నోడల్ అధికారి రామ్మోహన్ రావు,శిక్షణ విభాగం నోడల్ అధికారి సంపత్ రావు( ఎంఈఓ), ఈసీఐఎల్ ఇంజనీర్లు, మాస్టర్ ట్రైనర్స్,ఏఆర్ఓ కుమారస్వామి,మీడియాని కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజిని, ఏసిపి తుల శ్రీనివాసరావు,సిఐలు ప్రమోద్ రావు,చంద్రశేఖర్ గౌడ్,వేణుగోపాల్,సెక్టర్ అధికారులు,పీవో,ఏపీవో, ఓపిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదంలో కార్మికుడి మృతి

- జిడికే 11వ ఇంక్లైన్ పాత రోడ్డు ను పునఃరుద్ధరించాలి
- గనిని బందుచేసి నిరసన వ్యక్తం చేసిన కార్మికులు. లాక్ అవుట్ ప్రకటించిన యాజమాన్యం.
- మద్దతుగా నిలిచి ఆందోళన చేపట్టిన కార్మిక సంఘాలు.
- గనిని సందర్శించిన జీఎం చర్చలు జరిపిన విధులకు హాజరు కానీ కార్మికులు





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 29/అక్షరం న్యూస్:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11 ఇంక్లయిన్ కు విధులు నిర్వహించడానికి వెళుతున్న సర్ఫేస్ పంపు ఆపరేటర్ కౌటం సంపత్ అనే కార్మికుడు మంగళవారం నైట్ డ్యూటీ కి వెళుతుండగా జిడికె 2ఏ మోరీ వద్ద రోడ్డు ప్రమాదంలో లారీ ఢీ కొని మృతి చెందారు.అతని మరణ వార్త విన్న జిడికే 11 ఇంక్లయిన్ కార్మికులు బుధవారం ఉదయం 7 గంటల నుంచి గని పై యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఇట్టి రోడ్డు ప్రమాదం జరిగిందని,దీనిని నిరసిస్తూ గనిపై మొదటి షిఫ్ట్ కార్మికులు డ్యూటీలకు వెళ్ళకుండా ధర్నా నిర్వహించారు. కార్మికుల ఆందోళన ఆగ్రహంతో కార్మికుని ప్రమాదానికి యాజమాన్యం రోడ్డు నిర్మాణం చేయకపోవడమే కారణమని బయటాయించి గొడవ పెట్టడంతో ఆర్జీవన్ జీఎ చింతల శ్రీనివాస్ గనికి చేరుకొని కార్మికులను కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన ఫలించకపోవడంతో మొదటి షిఫ్ట్ రెండు షిఫ్ట్ లలో కార్మికుల విధులను బహిష్కరించారు దీంతో యాజమాన్యం గని కి లాకౌట్ ప్రకటించింది.
ఇట్టి విషయం తెలిసి సింగరేణి కార్మిక సంఘాల నాయకులు టీబీజీకేస్ ఐఎన్టియుసి సిఐటియు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని వారి ఆందోళన కు మద్దతు తెలుపుతూ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే కార్మికుడి మృతి చెందాడని మండి పడ్డారు.గత సంవత్సరం ఈ గని కి చెందిన కార్మికులు కొత్త రోడ్డు వల్ల కార్మికులు ప్రమాదాలకు గురయ్యి మరణిస్తున్నారని పాత రోడ్డు ను పునఃరుద్ధరించాలని ఆందోళన చేసినా,వినతి పత్రాలు ఇచ్చిన యాజమాన్యం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.యాజమాన్యంకు ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ,కార్మికుల ప్రాణాలపై లేదని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి పాత రోడ్డు ను పునఃరుద్ధరించాలని లేదా వేరే రోడ్డు ను ప్రత్యేకంగా వేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో టీబిజీకేస్ యూనియన్ నాయకులు కే మల్లయ్య జావిద్ భాష సిఐటియు రాజిరెడ్డి ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి, ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, గండి ప్రసాద్, సిద్దమల్ల రాజు, జక్కుల శ్రీనివాస్, పొన్నమ్ రంజిత్, ఆరెల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుతో ఆశీర్వదించి విజయాన్ని అందించాలి: హన్మంత్ షిండే



**మద్నూర్ / నవంబర్ 29(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** జుక్కల్ నియోజక వర్గం అన్ని వర్గాల వారు ఓటు హక్కు కలిన వారు తప్పకుండ కారు గుర్తుకు ఓటు వేసి విజయం అందించాలని బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే కోరడం జరిగింది. ఈ నియోజక వర్గ ప్రజలు వరుసగా మూడు సార్లు గెల్పించి నాలుగవ విజయం కొరకు నా పైన విశ్వసం ఉంచి నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని కోరారు. నియోజక వర్గం అభివృద్ధి కొరకు లోకల్ లో ఉండి పార్టీ సేవాలు ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో బి. ఆర్. ఎస్. ప్రభుత్వం మరియు జుక్కల్ నియోజక వర్గంలో నాలుగవ సారి గులాబీ జెండా రేపా రేపా లాడే విధంగా ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలు అభివృద్ధి పనులపై దృష్టి సారించి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెనుక బడ్డ ప్రాంత అభివృద్ధి కొరకు రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా అధిక నిధులు మంజూరు చేసుకొని అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు తమ అమూల్యమైన ఓటు తో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యన్ని సాధిద్దాం: కాంతరావు



**మద్నూర్ / నవంబర్ 29(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** జుక్కల్ నియోజక వర్గం అన్ని వర్గాల వారు తమ యొక్క అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి నా విజయంలో భాగస్వామ్యం కావాలని తోట లక్ష్మి కాంత్ రావు ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు, సౌకర్యాలు కలుగడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30న ఓటు హక్కు కలిగిన వారు పెద్ద మనస్సుతో చెయ్యి గుర్తుకు ఓటు వేసి వెనుక బడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదం తో భారీ మెజారిటీతో గెలుపొందటం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం యొక్క హామీలను నమ్మకుండా, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేయడం తప్ప వారి సంక్షేమం కొరకు ఆలోచించిన దాఖలాలు లేవని తెలిపారు. ఈ రోజు మీరు వేసే ఓటు రాష్ట్ర ప్రజల యొక్క భవిష్యత్తు, విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

## మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

- ఏనుగు రవీందర్‌రెడ్డి



**మద్నూర్ / నవంబర్ 29(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** బాన్సవాడ నియోజక వర్గం అన్ని వర్గాల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ హస్తం ( చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి విజయం అందించాలని ఓటర్లను ఏనుగు రవీందర్ రెడ్డి కోరడం జరుగుతుంది. ఈ రోజు (నవంబర్ 30)న ఓటు హక్కు కలిగిన వారు తమ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకు వేసి నా విజయం తో పాటు రాష్ట్రంలో ఇందరమ్మ రాజ్యాన్ని మరో సారి తీసుకోరావాలని ఓటర్లను పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ హామీలను అమలు చేసి ప్రజలకు పార్టీ ద్వారా సేవా చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గంలో మార్పు కోసం, అభివృద్ధి కొరకు, ఇందిరమ్మ గృహల కొరకు, 200 వందల కరెంటు యూనిట్ ఉచితం కొరకు గ్యాస్ బుట్టి కేవలం 500 రూపాయలకు కలుగే విధంగా, ఆర్టిసి లో మహిళలకు ఉచిత ప్రయాణం కొరకు, ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే విధంగా నియోజక వర్గం అన్ని వర్గాల వారు చెయ్యి గుర్తుకు ఓటు వేసి నా విజయంలో భాగస్వామ్యం కావాలని ఓటర్లను ఏనుగు రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అనారోగ్యంతో మృతి చెందినమున్సిపల్ కాంట్రాక్టర్ నారాయణ గౌడ్



**జ్యోతి నగర్ నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంట్రాక్టర్ గద్రెపల్లి నారాయణ గౌడ్(.62) బుధవారం తెల్లవారుజామున ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎన్ టి పి సి కృష్ణానగర్ కాలనీలో నివాసం ఉంటున్న నారాయణ గౌడ్ గత 20 రోజుల నుండి అనారోగ్యంతో హైదరాబాద్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సౌమ్యుడిగా పేరున్న నారాయణ గౌడ్ అందరికీ తలలో నాలుకలా ఉండేవారు. ఆయన ప్రముఖ దేవస్థానం అయిన సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చైర్మన్గా కొనసాగారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో సీనియర్ కాంట్రాక్టర్ గా కాంట్రాక్టర్ అసోసియేషన్కు అధ్యక్షునిగా అనేకసార్లు బాధ్యతలు చేపట్టారు. ఆయన మృతి చెందడం పట్ల తోటి కాంట్రాక్టర్లు మున్సిపల్ ఉద్యోగులు రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- 3 నియోజకవర్గాల పరిధిలో 838 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ
- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి
- ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- మంథని , రామగుండం, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -29అక్షరం న్యూస్:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, మంథని, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.ఎస్. శ్రీధర లతో కలిసి రామగుండం లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంఆవరణలో, మంథనిలో జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియాతో లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 838 పోలింగ్ కేంద్రాలలో 7 లక్షలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి. హెచ్. మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, మంథని ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి తూము రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేతనంతో కూడిన సెలవు మంజూరు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శామ్యూల్ జాన్
- దుకాణ వ్యాపార వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులు తపనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 29 అక్షరం న్యూస్:** నేడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి వాణిజ్య సంస్థ దుకాణం వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శామ్యూల్ జాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపెల్లి జిల్లాలోని దుకాణ వాణిజ్యసంస్థల యజమానులకు వ్యాపారసంస్థల యజమానులు నవంబర్ 30 గురువారం రోజున తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సాధారణ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ వ్యాపార వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని శామ్యూల్ జాన్ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఈవీఎంలు, వీవీప్యాట్లు,సిబ్బంది



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్29/అక్షరం న్యూస్:**(మండల పరిధిలో శాసన సభ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది అయిజ పట్టణంతోపాటు మండలంలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్లతో బుధవారం చేరుకున్నారు. మండలంలోని 80 పోలింగ్ కేంద్రాలకు పీవోలు, ఏపీవోలు, ఓపీవోలను నియమించగా, ప్రత్యేక వాహనాల్లో ఈవీఎంలు, వీవీప్యాట్లతో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో 67,319 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయిజ పట్టణంతో పాటు మండలంలోని 80 పోలింగ్ కేంద్రాలకు సెక్టోరియల్ అధికారులు ప్రత్యేక పోలీస్ బలగాలతో ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. గురువారం జరగనున్న పోలింగ్ కోసం ముందస్తుగా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తాసిల్దార్ సాహెదా బేగం తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బలగాలను ఎస్సై నరేశ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## కారు గుర్తుకు ఓటు వేసి బాన్సవాడ అభివృద్ధి పర్చుకోండి

- పోచారం శ్రీనివాస్ రెడ్డి



**మద్నూర్ / నవంబర్ 29(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** బాన్సవాడ నియోజక వర్గం ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి నియోజక అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పోచారం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మళ్ళీ బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అని తెలిపారు. మూడవ సారి ముఖ్యమంత్రి గా కెసిఆర్ బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర ప్రజలకు ప్రజలు కొరకునే పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు (నవంబర్ 30)న ఓటర్లు అందరు తప్పకుండ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని కారు గుర్తుకు ఓటు వేసి నా విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. మళ్ళీ అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గెలుపొంది బాన్సవాడ నియోజక వర్గంకు అన్ని రకాల అభివృద్ధి పర్చడం జరుగుతుందని తెలిపారు. ఇతర పార్టీల యొక్క తప్పుడు మాటలకూ నమ్మకుండా ప్రజలు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తున్న బి. ఆర్. ఎస్. ప్రభుత్వం మూడవ సారి అధికార పగ్గాలు చేపట్టే విధంగా కారు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీ కి సాగ పంపాలని కోరారు.

## డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు...

- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -29 అక్షరం న్యూస్:** ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 29, 30న ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటిస్తున్నామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్య, టెక్నికల్ విద్యాశాఖ , రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో పనిచేసే ఉద్యోగులకు ఈ స్పెషల్ క్యాజువల్ లీవ్ అమలవుతోందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సకల ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -29 అక్షరం న్యూస్:** పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లిలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, అమర్ చంద్ కళ్యాణ మండపం సమీపంలో రిక్రియేషన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. లికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రిక్రియేషన్ క్లబ్ నందు దివ్యాంగుల కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు, ర్యాంపులు ఏర్పాటు చేశామని వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్.
- నియోజకవర్గాల పరిధిలో 260 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ.
- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు,దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి.
- ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు.
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి.
- రామగుండం,అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్.
- ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ -29/అక్షరం న్యూస్:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్,రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా లతో కలిసి రామగుండం లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని,రిజర్వ్ ఈవీఎం యంత్రాలు,రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని,సెక్టార్ అధికారులు,పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియాతో కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 838 పోలింగ్ కేంద్రాలలో 7 లక్షలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకు నేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి,వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్,ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతఏర్పాటు చేశామని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్దఅదనపు బలగాలను మోహరించామని తెలిపారు.జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగావిస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని,ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి,స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ,ఏఆర్ఓ కుమారస్వామి,ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ విజయ్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజిని,ఏ.సి.పి. తుల శ్రీనివాసరావు,డి.సి.పి.చేతన, సిఐలు,ఎస్.ఐ లు సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..





# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు..

- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 3052 సివిల్ అధికారులు సిబ్బంది,16 కంపెనీ ల కేంద్ర బలగాలు,1150 ఇతర రాష్ట్రాల సిబ్బంది తో ఎన్నికల నిర్వహణ.





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 29/అక్షరం న్యూస్:** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా, మంచిర్యాల జిల్లాలో ఉన్న 06 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి సెక్టార్ అధికారులు,పోలీసు రూట్ మొబైల్ అధికారులు,ఆర్మడ్ అధికారులతో పోలింగ్ అధికారులను,పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్ లకు పటిష్టమైన భద్రతతో తీసుకువెళ్లడం జరుగుతుంది. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నియోజకవర్గం జడ్పీహెచ్ఎస్,టిటిఎస్, ఎన్టీపీసీ,జ్యోతి నగర్, రామగుండం,మంథని నియోజకవర్గం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,మంథని, పన్నూర్,రామగిరి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను,మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజక వర్గం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంచిర్యాల,బెల్లంపల్లి నియోజకవర్గం,జడ్పీఎస్ఎస్ బజార్ ఏరియా బెల్లంపల్లి.,చెన్నూర్ నియోజకవర్గం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ చెన్నూర్ (ఎల్లక్క పేట్)లలోని పోలింగ్ పరికరాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.,(డిఐజి) సందర్శించి ఏసీపీలకు,పోలీస్ అధికారులకు,సిబ్బంది కి పోలింగ్ బందోబస్త్,భద్రత పై ఆదేశాలు,పలు సూచనలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు పటిష్టమైన భద్రత బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.దానిలో భాగంగా పెద్దపల్లి జిల్లా పరిధిలో 1291 మంది అధికారులు,సిబ్బంది 06 కేంద్ర బలగాల కంపెనీలు,500 మంది మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హోం గార్డ్స్ ని మంచిర్యాల జిల్లాలో: 1762 మంది అధికారులు, సిబ్బంది 10 కేంద్ర బలగాల కంపెనీలు 650 మంది చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన హోం గార్డ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఒక పోలీస్ టీమ్లను పోలింగ్ బందోబస్త్ కు వినయోగించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణం ఎన్నికల నిర్వహణకు 24ఐ7 మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. 16 కేంద్ర బలగాల సిబ్బందికి ఛత్తీస్గఢ్,మధ్యప్రదేశ్, జార?ండ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన పోలీసులకు జూ మీటింగ్ నిర్వహించి పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజు వారి బాధ్యతలు,డ్యూటీ లపై బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో అన్ని లాడ్జిలు, ఫంక్షన్ హాల్ లో,గెస్ట్ హౌస్ లను చెక్ చేసి ఇక్కడ ఓటు హక్కు లేకుండా బయట నుంచి వచ్చిన వ్యక్తులను బయటకు పంపడం జరుగుతుంది.ఆకస్మికంగా వాహన తనిఖీ ల నిర్వహణ ఓటర్లను ప్రభావితం చేసే ప్రజలను ప్రలోబాలకు గురి చేసే డబ్బులు,వస్తువులు పంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎన్నికలు సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పెద్దపల్లి జిల్లాలో పూర్తి స్థాయిలోనీ 023-రామగుండం,025-పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గలలో పాక్షిక స్థాయిలోనీ 022 - ధర్మపురి నియోజక వర్గంలోతేది నవంబర్ 28 సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ నవంబర్ 30 సాయంత్రం 5:00 గంటల వరకు,పాక్షిక స్థాయిలోనీ 024-మంథని నియోజకవర్గ పరిధిలో తేదీ నవంబర్ 28 సాయంత్రం 4:00 గంటల నుండి తేదీ నవంబర్ 30 సాయంత్రం 4:00 గంటల వరకు వరకు,మంచిర్యాల జిల్లాలో పూర్తి స్థాయిలోని 002-చెన్నూరు, 003-బెల్లంపల్లి, 004-మంచిర్యాల పాక్షిక స్థాయిలోని సిర్పూర్ నియోజకవర్గలలో తేది నవంబర్ 28 సాయంత్రం 4:00 గంటల నుండి తేదీ నవంబర్ 30 సాయంత్రం 4:00 గంటల వరకు, (పాక్షిక స్థాయిలోని 006-ఖానాపూర్ నియోజకవర్గం లోని) జన్నారం మండలం ప్రాంతంలో నవంబర్ 28 సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ నవంబర్ 30 సాయంత్రం 5:00 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుంది అన్నారు. మంచిర్యాల జిల్లా పరిధిలో -1989 వ్యక్తులను బైండొవర్ పెద్దపల్లి జిల్లాలో 2231 వ్యక్తుల బైండొవర్ చేయడం జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ లోకేషన్లలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. సరిహద్దు రాష్ట్రాల ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలు ఉల్లంఘించిన, ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించిన, అల్లర్లకు గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన ఘటన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.